RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 101 పేజీలు: 08 గురువారం25సెప్టెంబర్2025



## ప్రతి అర్హుడికి ఇల్లు..

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మ కమిటీ చైర్మన్ పదవికి నియామకం ఒక పెద్దాయనకు న్యాయం చేయడం, రైతుల సంక్షేమం, పేద వర్గాల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ రోజున ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి పేదవాడికి నిజమవ్వాలని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడి కి ఇల్లు, ఆర్థిక మద్దతు, భరోసా మరియు భద్రత అందించడం ప్రధాన లక్ష్యం అని మంత్రి స్పష్టంగా చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే ఇళ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్, గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు 11 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు, సుమారు 7 లక్షల మంది పాత రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు.



## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారుబ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది



## దేశవ్యాప్తంగా కొత్తగా 10,023 మెడికల్ సీట్లు

ప్రజా గొంతుక డెస్క్ వైద్య విద్యకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ కాలేజీల్లో కొత్తగా 10,023 యూజీ, పీజీ వైద్య విద్య సీట్లను మంజూరు చేసింది. బుధవారం జరిగిన కేంద్రమంత్రి వర్గ సమావేశంలో ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా మంజూరైన సీట్లలో 5,023 ఎంబీబీఎస్ సీట్లు, 5,000పీజీసీట్లుఉన్నాయి. 2028-29 నాటికి ఈ సీట్లు అందుబాటులోకి వస్తాయని కేంద్రం వెల్లడించింది

## ఆరు సీట్లిస్తే ఇండియా కూటమిలో చేరతాం..

ప్రజా గొంతుక డెస్క్ త్వరలో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఆరు సీట్లు కేటాయిస్తే ఇండియా కూటమిలో చేరడానికి సిద్ధంగా ఉన్నామని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.



ఎంఐఎంకు 6 సీట్లిస్తే ఇండియా అలయెన్స్‌లో జాయిన్ అవుతామని, ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్‌కు లేఖ రాసినట్టు తెలిపారు. నిర్ణయం వారి చేతుల్లోనే ఉందని, బీజేపీకి సాయం చేస్తున్నారనే ఆరోపణలు తమపై రాకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ ప్రతిపాదనపై ఇండియా కూటమి నుంచి సరైన స్పందన లేకపోతే బీజేపీకి ఎవరు సాయం చేస్తున్నారో స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

## టీడీపీది రెడ్ బుక్ వైసీపీది డిజిటల్ బుక్

### డిజిటల్ బుక్‌తో కూటమికి ఇక సినిమానే

ప్రజా గొంతుక డెస్క్వైఎస్సార్‌సీపీ శ్రేణుల కోసం ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ గురించి సమావేశం అనంతరం బయటకు వచ్చిన నేతలు వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఇబ్బంది పెట్టే వారి పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసే వీలుందని తెలిపారు. "కార్యకర్తల కోసం డిజిటల్ బుక్‌ను వైఎస్ జగన్ లాంచ్ చేశారు. రెడ్‌బుక్ పేరుతో దాడులు, దౌర్జన్యాలు చేసేవారి పేర్లు అందులో నమోదు చేసే వీలుంది. రెడ్‌బుక్ బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని అందులో పేర్కొనవచ్చు. అధికారంలోకి వచ్చాక ఈ ఫిర్యాదులన్నింటిపై కచ్చితంగా విచారణ ఉంటుంది. అన్యాయం చేసిన వారు ఎక్కడున్న సరే.. తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టే చర్యలు ఉంటాయని జగన్ చెప్పారు" అని వివరించారు







## హైడ్రాకు అదనంగా రూ.69 కోట్లు విడుదల

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరంలో విపత్తులను ఎదుర్కోవడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయపడడం, ఆస్తులను కాపాడడం వంటి ముఖ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కు ప్రభుత్వం భారీగా నిధులను విడుదల చేసింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం25 సెప్టెంబర్2025

# ప్రతి గ్రామంలో హరినామ సంకీర్తన చేయడమే శ్రీవాణి సంస్థ ప్రధాన లక్ష్యం

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే శ్రీవాణి సభ్యులు



షాద్ నగర్ సెప్టెంబర్ 24(ప్రజా గొంతుక):-ఫరూఖ్ నగర్ మండలం బుచ్చిగూడ గ్రామంలో దుర్గామాత ఆలయంలో నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు ప్రత్యేకంగా గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి తల్లి దర్శనం చేసుకొని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా షాద్ నగర్ స్థానిక శ్రీవాణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన కార్యక్రమం భక్తి భావంతో నిర్వహించబడింది.సంకీర్తనలో స్థానిక మహిళలు, పురుషులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని "హరినామం"తో ఆలయం ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు, డప్పుల మోతతో వాతావరణం గంభీరంగా మారింది. పాల్గొన్న ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు.ఈ సందర్భంగా శ్రీవాణి సాంస్కృతిక సంస్థ సభ్యులు మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో హరినామ సంకీర్తన జరిగేలా చేయడమే మా సంస్థ స్థాపక ఉద్దేశం. భజనలేని ఊరు ఉండకూడదు అన్నది మా సంకల్పం. ఈ రోజుల్లో యువత ఎక్కువగా డీజే పాటలకే అలవాటు పడుతున్నారు. వారిని మళ్లీ భక్తి మార్గం వైపు మళ్లించడానికి మా సంస్థ ప్రతీ రోజు కృషి చేస్తోంది. 365 రోజులు మా సభ్యులు శ్రమిస్తూ, యువతను హరినామ సప్తాహాలు, భజన బృందాల ద్వారా భగవద్భక్తి వైపు మళ్లిస్తున్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అని మేము నమ్ముతాము. అని తెలిపారు.స్థానిక భక్తులు మాట్లాడుతూ... ఇలాంటి భజన కార్యక్రమాలు జరుగుతుండటం ఎంతో ఆనందంగా ఉంది. మా పిల్లలు కూడా భజనల పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఈ ప్రయత్నం కొనసాగితే భక్తి భావం మరింత పెరుగుతుంది. అని అభిప్రాయపడ్డారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో అమ్మవారు దర్శనం ఇస్తుండగా, ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. ప్రతీ రోజు ప్రత్యేక పూజలు, అలంకరణలు, హరినామ సంకీర్తనలతో ఆలయం సందడిగా మారింది.మొత్తం మీద శ్రీవాణి సాంస్కృతిక సంస్థ లక్ష్యం "ప్రతి ఊరు భజనల ఊరుగా మారాలి" అన్నదే. ఈ నవరాత్రి వేడుకలు ఆ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, కన్నా మాస్టర్, గౌరి శంకర్, సురేందర్, రఘురాం చారి, సురేష్, గణేష్, రమేష్, నర్సింహులు మొదలగు వారు పాల్గొన్నారు.

### తెలంగాణ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర

# అధ్యక్షుడిగారవి నాయక్







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్:
హైదరాబాద్: సెప్టెంబర్:24 తెలంగాణ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా రవి నాయక్ పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ పాల్గొన్నారు రవి నాయక్ బాధ్యతలు అప్పగించారు వారితోపాటు మాజీ ఎంపీ ప్రో.అజ్మీరా సీతారాం నాయక్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ రావు గారు,తుళ్ల వీరేందర్ గౌడ్, బానోత్ జ్యోతి నాయక్ ,ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తల మధ్యన బాధ్యతలు చేపట్టడం జరిగింది.

# స్వరార్చన బృందంతో కలిసి స్వరాలాపన





ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 24పటాన్చెరు పట్టణంలో ప్రతీ ఏడాది అంగరంగ వైభవంగా జరిగే మహంకాళి సేవా సమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమంలో దక్షిణ భారత శాస్త్రీయ సంగీతంలో అపూర్వ స్థానాన్ని సంపాదించిన కర్ణాటక సంగీతాన్ని మాదిరి ప్రిథ్వీరాజ్ సతీమణి శ్రీమతి మాదిరి తన్విశ్రీ ప్రిథ్వీరాజ్ స్వరార్చన భక్త బృందంతో కలిసి స్వరాలు రాగాల మాధుర్యం లయల సమన్వయం ప్రేక్షకులను పరవశింపజేసి ఆహ్లాదకరమైన సంగీతానుభూతిని కలిగించాయి అనంతరం మహంకాళి సేవా సమితి సభ్యులు మరియు మాజీ కార్పొరేటర్ శ్రీ సపానదేవ్ ప్రిథ్వీరాజ్ మరియు శ్రీమతి మాదిరి తన్విశ్రీ ఘనంగా సన్మానించారు



## విజయదశమి శుభాకాంక్షలు

# ఓరుగంటి రమణ రావు

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండగ మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణ రావు ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు బుధవారం రోజున ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిషాసురుని వధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ మనందరికీ ఆనందాన్ని అందించాలని కోరారు దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



### 35 వ సబ్ జూనియర్ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు

# ఆకాంక్ష విద్యార్థులు ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:24
ఈనెల 25 నుంచి 28 తేదీలలో నిజామాబాద్ జిల్లాలోని ముక్కల్ లో జరిగే పోటీలకు నల్లగొండ జట్టు కెప్టెన్ యం.పవన్ మరియు ఏ.భాను ప్రకాష్ ఎంపికయ్యారు తమ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ కనబరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు..



## వాసవి క్లబ్ వనిత ఆనందగిరి నిజాంపేట్ ఆధ్వర్యంలో

# చీరల పంపిణీ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 ( ప్రజా గొంతుక )వాసవి క్లబ్ వనిత ఆనందగిరి నిజాంపేట్ వారి ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాక్లబ్ గవర్నర్ఇరుకుల ప్రదీప్ హాజరయ్యారు. అఫీషియల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా కార్మికులకు, హరితహారం కార్మికులకు చీర పంపిణీ కార్యక్రమం చేశారు. తమ క్లబ్ తరపున స్థానిక పేద మహిళలకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని క్లబ్ అధ్యక్షురాలు నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోనల్ చైర్పర్సన్ రత్న, ట్రెజరర్ మన్నెం పద్మ, మాధవి, సంగీత , ఇందుమతి సత్యం శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బదిలీ వర్కర్లు జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

## సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు విడుదల



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 24/ కొత్తగూడెం : సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 1258 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. ఈ మేరకు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2024 డిసెంబర్ 31 లేదా అంతకు ముందు తమ సర్వీసు పూర్తి చేసిన బదిలీ వర్కర్లు అర్హులు.భూగర్భ గనుల్లో పనిచేసిన వారు 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేసిన వారు 240 మస్టర్లు పూర్తి చేసి ఉండాలి.ఈ క్రమబద్ధీకరణ గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు జరిపిన చర్చల అనంతరం జరిగింది.ఏరియాల వారీగా క్రమబద్ధీకరణ వివరాలు:రామగుండం-2: 303 మంది,భూపాలపల్లి.250 మంది,శ్రీరాంపూర్: 241 మంది ,రామగుండం-3 %డ% అడ్రియాల: 167 మంది,రామగుండం-1: 156 మంది ,మందమర్రి:64 మందికార్పొరేట్: 21 మంది,కొత్తగూడెం: 20 మంది,మణుగూరు:లిలి 19 మంది,బెల్లంపల్లి: 11 మంది,ఇల్లందు:6 మందిఈ ఉత్తర్వుల జారీతో అర్హులైన బదిలీ వర్కర్లందరూ త్వరలో జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా మారనున్నారు. ఈ నిర్ణయంపై కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నా

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# జీతాలకోసం పారిశుద్ధ కార్మికుల మొర..

ఎంపీ డి ఓ కు వినతి పత్రం అందజేసిన పారిశుద్ధ కార్మికులు..ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 24//గత నాలుగు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని పారిశుద్ధ కార్మికులు బుధవారం ఎంపీ డి ఓ శంకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జీతాలు రాక తమ కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా మారిందన్నారు.తెలంగాణలోనే అతి పెద్ద పండుగలైనా బతుకమ్మ,దసరా పండుగల వేళ జీతాలు రాక పోవడంతో కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను ఇప్పించలేని పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా పారిశుద్ధ కార్మికులకు షానీ టైజర్ కిట్లను ఇవ్వాలని అధికారులను కోరారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తమ జీతాలను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, శంకర్, సాయిలు, కిషన్, నర్సింలు, వెంకటేష్, నారాయణ, యాదయ్య తదితర పారిశుద్ధ కార్మికులు ఉన్నారు

# డా. దాసరి నారాయణరావు స్మారక ప్రతిభ అవార్డు అందుకున్న దరువు అంజన్న



హైదరాబాద్ సెప్టెంబర్ 24 ( ప్రజా గొంతుక ), ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత ఆహ్లాదభరితంగా జరిగింది.ఈ సందర్భంగా ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఆలూరి విల్సన్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం కళా, సాంస్కృతిక సేవా రంగాలలో సేవలందించిన వారికి ఈ అవార్డును ఇస్తామని ఈ అవార్డు చాలా ప్రతిష్టాత్మకమైనదని అన్నారు. 2025 గాను గత 30 సంవత్సరాలుగా సాంస్కృతిక సామాజిక సేవా రంగాలలో విశిష్టమైన సేవలందిస్తూ తెలంగాణ ఉద్యమకారుడిగా, సామాజిక సేవకుడిగా పేరొందిన ప్రముఖ వాగ్గేయ కారుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు చింతకుంట మాణిక్ రావు మాట్లాడుతూ దరువు అంజన్న సామాజిక సాహిత్య సాంస్కృతిక రంగాలలో ఎనలేని సేవలు అందించాడని ఆయనకు ఈ అవార్డు దక్కడం సమంజసం అని సంతోషం వ్యక్తం చేశారు, సంస్థ ప్రధాన కార్యదర్శి ఇందిరా మాట్లాడుతూ దరువు అంజన్న సాంస్కృతిక సేవ కొనియాడలేనిదని అందుకే సినీ రంగంలో ఎనలేని సేవలందించిన డాక్టర్ దాసరి నారాయణరావు అవార్డును ఇవ్వడం జరిగిందని అన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న శ్రీశైల పుణ్యక్షేత్ర అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నరాల నాగార్జున రెడ్డి మాట్లాడుతూ... ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారు కళల పట్ల ఇంత శ్రద్ధ చూపడం విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, ప్రముఖ గాయని ప్రసన్న ఆరోహి మాట్లాడుతూ దరువు అంజన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుడిగా గొప్ప పాత్ర పోషిస్తున్నాడని అణగారిన కళాకారులకు దారి చూపిస్తున్నాడని వారిలో నిగూఢమైన కళను ప్రోత్సహిస్తున్నాడని కొనియాడారు. అవార్డు అందుకున్న దరువు అంజన్న మాట్లాడుతూ... ప్రతిష్టాత్మకమైన డాక్టర్ దాసరి నారాయణరావు పేరిట అందిస్తున్న ఈ అవార్డు ఇవ్వడం నాపై ఇంకా బాధ్యతలు పెంచిందని సాంస్కృతిక సేవ రంగాలలో ఇంకా ఉత్సాహంతో పని చేస్తానని కళాకారులకు తోడుగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతి శాఖ తరపున వెనుకబడ్డ కళాకారులు అందరిని ఆదరించేలా కృషి చేస్తానని అన్నారు అదేవిధంగా నన్ను గుర్తించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



# పాము కాటుతో మహిళ మృతి

వెంకటాపురం సెప్టెంబర్ (24) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం,తిప్పాపురం పంచాయతీ, పరిధి లోని కలిపాక గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో నిద్రిస్తున్న మిడెం లక్ష్మి (55) అనే గిరిజన మహిళను బుధవారం వేకువ జామున కట్ల పాము కాటు వేసింది. ఏదో కరిచిందని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఆమెను వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మరణించినట్లు డ్యూటీ మెడికల్ ఆఫీసర్ నిర్ధారించారు. ఈ ఘటనతో కలిపాకతోపాటు చుట్టుపక్కల గిరిజన గ్రామాల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.



# రక్తదానం చేసిన యువకుడు

ప్రజా గొంతుక మల్యాల సెప్టెంబర్ 24 జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన యువకుడికి అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం కావడంతో మల్యాల రక్తదాతల గ్రూప్ ద్వారా సమాచారం అందుకున్న మల్యాల మండల రక్తదాత ఎనిగందుల మహేష్ వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తం అందించినారు. ఈ సందర్భంగా వీరికి మల్యాల బ్లడ్ డోనార్స్ నుండి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు



# తహసీల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ పెగడపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం సభ్యులు నూతనంగా విచ్చేసిన తహసీల్దార్ ఆనంద్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందిఇట్టి కార్యక్రమానికి మండల అధ్యక్షులు నీరేటి రాజు కుమార్ ఉపాధ్యక్షులు చెట్ల రాజు కుమార్ ప్రధాన కార్యదర్శి గర్వంధుల శేఖర్ గౌడ్కోశాధికారి గంగుల కొమురెల్లి సలహాదారులు మల్క రాజేశం, చిందం తిరుపతి కార్యదర్శి పుల్కం జలపతి ,నేరెళ్ళ మహేందర్ గౌడ్ మరియుబీసీ నాయకులు పాల్గొన్నారు



# క్యాన్సర్పరీక్షశిబిరాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ సందర్భంగా జగిత్యాలలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమక్షంలో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు




# కార్మికుడికి గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన కార్మిక నాయకుడు రవి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 ( ప్రజా గొంతుక ) యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ ఇండస్ట్రీ ఏరియాలో "సిరిని ఫార్మా కెమికల్స్ లిమిటెడ్" కంపెనీలో గోపి బాబు అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అని వార్య కారణాలవల్లసిరి ఫార్మా కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మానేసాడు.గోపిబాబు అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ డబ్బులు 1,05,000/-వేల "ఒక్క లక్ష అయిదు వేల" రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా గోపిబాబు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి విసుగు చెందిన కార్మికుడు గోపిబాబు తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి గోపిబాబుకు రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు "ఒక్క లక్ష అయిదు వేల" రూపాయలు ఇప్పించారు. కార్మికుడు గోపిబాబు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.






# -రాష్ట్రస్థాయి లో విజేతగా నిలిచిన జోగులాంబ గద్వాల జిల్లా టీం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 ( ప్రజా గొంతుక) ఈ నెల 22నుండి 24 వరకు మహబూ బాబాద్ జిల్లా నెల్లికుదురులో జరుగిన రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో హెూరా హెూరీగా తలపడి మొత్తం 33 జిల్లాలలో జరిగిన పోటీలలో జోగుళాంబ గద్వాల జిల్లా టీమ్ విజేతగా నిలిచింది.క్రీడాకారుల ఆర్థిక పరిస్థితులను సహృదయంతో అర్థం చేసుకొని ప్రోత్స హించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిన్నే గౌరవ గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు విజయభాస్కర్ కి, నా సహచర ఉపాధ్యాయ ఉపాధ్యాయ నీలకు..నా మీద గౌరవంతో మీకు ఇబ్బంది అయినా సరే నా తపనని అర్థం చేసుకొని ఇంత దూరం నాతో పాటు పంపించిన తల్లిదండ్రులకు,సహకరించిన గ్రామ పెద్దలకు, మిత్రులకు అందరికీ మరీ మరీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ రాష్ట్రస్థాయి తొలి విజయాన్ని మీకు అంకి తం చేస్తూ ఉన్నాము అని ప్రథమ ఉపాధ్యాయులు అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం25 సెప్టెంబర్2025

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం. ఎమ్మెల్యే విజయ రమణారావు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తేవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను సుల్తానాబాద్ పట్టణం , మండలానికి చెందిన 96 మంది లబ్ధిదారులకు రూ.96 లక్షల 11 వేల 136 ల విలువగల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా వొడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్, కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు, మానేరు నుండి ఇసుక పంపిణీ సులభతరం, లారీలో ఇసుక తరలింపు నిలిపివేసి భూగర్భ జలాల పెంపుకు రైతులకు పరోక్ష సహాయం వంటి ఎన్నో ప్రజా ఉపయోగ పనులను తాము అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తహసిల్దార్ రాకేష్ , మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,వేగోళం అబ్బయ్య గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్,బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్లానింగ్ డిపార్ట్మెంట్ కి లెటర్ అందజేశారు.

బిసి పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ప్రధాన కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24( ప్రజా గొంతుక): హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే నివేదికను సమాచార హక్కు చట్టం ద్వార ఇవ్వాలని తేదీన 03-04-2025 రోజున ప్లానింగ్ డిపార్టుమెంట్ కి లేటర్ ఇవ్వడం జరిగింది.ఇంత వరకు ప్లానింగ్ డిపార్ట మెంట్-రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనుందన ఇట్టి అంశాన్ని ప్రివిలే జ్ మోషన్ కమిటి కి సిఫార్సు చేయాల్సిం దిగా కోరుతూ ఈ రోజు శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి తో ఫోన్ లో మాట్లాడి,వారి కార్యాలయంలో వ్యక్తిగత కార్యదర్శి మోహన్ రెడ్డి కి ప్రివిలేజ్ మోషన్ లేటర్ ను అందజేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షు లు ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,ఈ కార్యక్ర మంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ ,పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సంగెం సూర్యారావు ,టి. ఆర్పీ.రాష్ట్ర నాయకులు బందారపు నర్సయ్య గౌడ్, అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగార గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ , బొడ్డుపల్లి చంద్రశేఖర్ ,శ్రీ సింగారం రవీందర్ ,శ్రీ కొట్ల వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి శరన్నవరాత్రులలో ఘనంగా సామూహిక కుంకుమార్చనలు అన్నప్రసాదవితరణ

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో దేవీ నవరాత్రుల వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు గత 3 సంవత్సరాల నుండి నిరంతరాయంగా శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు తొమ్మిది రూపాలలో దర్శనమిచ్చే నవదుర్గలుగా, పదవ రోజున రాజరాజేశ్వరి అమ్మవారి గా భక్తజనులకు విజయాలను ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను ప్రసాదించే మాతగా పూజలు అందుకుంటుందని తెలియజేశారు. ఈ నవరాత్రుల్లో నిత్యం అమ్మవారి అర్చన అమ్మవారి వస్త్రాలంకరణ నిత్య దూప దీప కార్యక్రమాలతో పూజలు జరుగుతాయని వివరించారు. మహిమాన్విత శక్తి స్వరూపిణి దర్శనార్థం భక్తులు నిత్యం దర్శించుకుంటున్నారని తెలిపారు.శ్రీదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారి సన్నిధిలో పురోహితులు చెరుకు రాజేశ్వర శర్మ వేదమంత్రాలతో మాతలచే సామూహిక కుంకుమార్చన పూజలు ఘనంగా దేవి నామస్మరణతో ఘనంగా నిర్వహించడం జరిగింది వేడుకలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.నవరాత్రులు అమ్మవారి సేవలో తరించడం చాలా ఆనందదాయకంగా ఉందని వచ్చిన భక్తులు ,నిర్వాహకులు శ్రీ దుర్గాదేవి సేవా సమితి కమిటీ మరియు సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.





# వైభవంగా దేవీ నవరాత్రులవేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్/నూక రాందాసు కరీంనగర్ (నీలగిరి ఎక్స్ప్రెస్ )స్థానిక బోయవాడలోని 49వ డివిజన్లో దేవీ నవరాత్రుల వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు గత 15 సంవత్సరాల నుండి నిరంతరాయంగా శ్రీ దుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు అంతగిరి రాజేంద్రప్రసాద్, విశ్వనాథ్ ప్రసాద్ లు తెలియజేశారు. తొమ్మిది రోజులపాటు తొమ్మిది రూపాలలో దర్శనమిచ్చే నవదుర్గలుగా, పదవ రోజున రాజరాజేశ్వరి అమ్మవారి గా భక్తజనులకు విజయాలను ఆయురారోగ్య అష్టైశ్వర్యాలను ప్రసాదించే మాతగా పూజలు అందుకుంటుందని తెలియజేశారు. ఈ నవరాత్రుల్లో నిత్యం అమ్మవారి అర్చన అమ్మవారి వస్త్రాలంకరణ పల్లకి సేవ నిత్య దూప దీప కార్యక్రమాలతో పూజలు జరుగుతాయని వివరించారు. మహిమాన్విత శక్తి స్వరూపిణి దర్శనార్థం వందలాది భక్తులు నిత్యం దర్శించుకుంటున్నారని తెలిపారు.యూత్ ఆధ్వర్యంలో వేడుకలలో భాగంగా దాండియా, బతుకమ్మ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.నవరాత్రులు అమ్మవారి సేవలో తరించడం చాలా ఆనందదాయకంగా ఉందని యూత్ సభ్యులు సచిన్, కమల్, అనంతగిరి, మానస ,మార్క రాజు తదితరులు తెలియజేశారు



# -వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన...

-బి. ఆర్. ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్.. కురువ విజయ్ కుమార్... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక) జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ఎస్ వి. ఈవెంట్ హాల్ నందు జరిగిన అడ్వకేట్ పూజారి శ్రీధర్ గారి కుమార్తె పూజారి శ్రీలేఖ %ఄ% సాయి కిరణ్ నందా(ఐ.ఏ.ఎస్) గార్ల వివాహనికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వధించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోవీరి వెంట భీమన్న , బజారి, నరసింహ,వెంకటన్న, పాండు, సుధాకర్, ఆంజనేయులు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# .కొప్పునూర్ అంగన్వాడీలో పోషణ మాసం..

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, సెప్టెంబర్ 24: చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున "పోషణ మాసం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా పలు ఈ కార్యక్రమాలు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా పెబ్బేర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ.ఏ ఝాన్సి హాజరయ్యారు ఈ సందర్భంగా సిడిపిఓ ఏ ఝాన్సి మాట్లాడుతూ%ఆ% పోషకాహార లోపం "సమాజ అభివృద్ధికి" అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్వాడి టీచర్ తన పరిధిలో ఉన్న బాలింతలు,గర్భిణీ స్త్రీలు ,చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ఆకుకూరలు ,పప్పులు, గుడ్లు, పాలు వంటివి తీసుకోవడం ద్వారా లభించే ప్రోటీన్స్, విటమిన్స్ ,మినరల్స్ మన శరీర రక్షణకు ముఖ్యమైనవని అన్నారు .వీటి గురించి సమాజంలో అవగాహన పెంచి పోషణ లోపం లేని సమాజం నిర్మించడానికి అందరం కృషి చేయాలని తెలియచేశారు.పోషకారం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, చిన్న పిల్లల తల్లులుతో ప్రతిజ్ఞ చేయించారు.ప్రీస్కూల్ పిల్లల శాతాన్ని పెంచాలని అంగన్ వాడి టీచర్లను ఆదేశించారు. అనంతరం ముందస్తుగా అంగన్ వాడి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిన అంగన్వాడీ సిబ్బంది, అన్న ప్రసన్న అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో చిన్నారులకు పోషకాహారంతో కూడిన ప్రత్యేక ఆహారాలను అందించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎండి ఖాజా భాను, ఏ మణెమ్మ లింకపల్లి మన్నెమ్మ ఆయలు, లక్ష్మి ఎ ఎన్ యం, ఆశ వర్కర్స్,గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



# సత్యశోధక్ సమాజ్ పూలే అందించిన స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల బుధవారం సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించినారు అనంతరం నాయకులు మాట్లాడుతూ సమాజంలో మెజార్టీ వర్గాల సమాన హక్కుల సాధన కోసమే సత్యశోధక్ జ్ సంస్థను 1873 సెప్టెంబరు 24న స్థాపన దేశ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతోపాటు రైతులు, కూలీలను హక్కులకోసం సంఘటితపరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడు. విగ్రహారాధనను, కుల వ్యవస్థను, బ్రాహ్మణాధిక్యతను ప్రశ్నించాలని పూలే ప్రజలకు తెలిపాడు. మూఢాచారాలను ఖండిస్తూ ప్రజల్లో హేతువాద ధోరణులను పెంపొందింప జేయడానికి సత్య శోధక్ సమాజ్ సభ్యులు పాటుపడ్డారని వారు పేర్కొన్నారు. మహాత్మా పూలే అందించిన ఉద్యమస్ఫూర్తితో.. నేటి కాలపు పోరాటాలను చేపట్టడానికి బీసీ బిడ్డలు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. జాతీయస్థాయి కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని వారు డిమాండ్ చేశారు. బీసీ ఎజెండాతో కొనసాగే రాజకీయాలకే బీసీ బిడ్డలు మద్దతునిస్తారని వారు తెలిపారు. సెంటిమెంటు రాజకీయాలతో బీసీలకు నష్టమేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సత్య ప్రచారక్ సమాజ్ నాయకులు మొగిలి లక్ష్మణ్, రిటైర్డ్ జడ్జి కనికరపు రాజన్న, సామాజిక ఉద్యమ నాయకులు కామెల్ల జయరావు, సింగరేణి ఐక్యవేదిక నాయకులు పెద్దపల్లి కోటిలింగం, నీరటి రాజన్న, కైలాసం, బుస్స యాదగిరి, అన్నం రమేష్, చలమల్ల అంజయ్య, పాటి రాజు, మోతె రామదాసు, చిట్టవేన రాజు, పున్నం కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జూరాల హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని

- కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరితమ్మకు వినతి జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24( ప్రజా గొంతుక):-జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ కి.. వినతి పత్రం అందజే స్తూగ ద్వాల,ఆత్మకూరు వయా కొత్తప ల్లి,జూరాల మీదుగా హై లెవల్ బ్రిడ్జి నిర్మించుట గురించి...మేము అనగా కొత్తపల్లి,గుంటిపల్లి,రేకులపల్ల,చెనుగోనిపల్లి,మదనపల్లి,శెట్టి ఆత్మకూరు, అగ్రహారం మరియు గద్వాల ప్రాంత ప్రజలము విజ్ఞప్తి చేయడం ఏమనగా గద్వాల నుంచి ఆత్మకూరు వరకువయాకొత్తపల్లి,జూరాల గ్రామాల మధ్య కృష్ణ నదిమీదుగా రహదారి మరియు బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రం ఇచ్చి గ్రామస్థులు కోరారు.కొత్తపల్లి జూరాల మీదుగా కాక వేరే ప్రాంతంలో నిర్మించినట్లుతే 24 కిలోమీ టర్ల దూరం అధికంగా ప్రయాణిం చాల ని,ఇట్టి రోడ్డును కొత్తపల్లి,జూరాల నిర్మిం చిన అతి తక్కువ 10 కిలోమీటర్ల దూరం మాత్రమే అవుతుంది,అంతే కాక నిర్మాణ వ్యయంలో 30 శాతం వరకు తగ్గుతుం దని,గద్వాల నుంచి హైదరాబాద్ ప్రయా ణం చేసేందుకు గాను 24 కిలోమీటర్లు దూరం తగ్గి ఒక గంట అధ అయితుం దని,అలాగే గద్వాల,ఆత్మకూరు ల మధ్య కొత్తపల్లి, జూరాల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్లను ఉపయోగించడం ద్వారా అధికం చేయనవసరం లేదని,రోడ్డు నిర్మాణానికి అదనంగా సరిపడు ప్రభుత్వం నిబంధ నల ప్రకారం రైతులందరు భూములు ఇచ్చుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపా రు,మాపై మా ప్రాంత అభివృద్ధిపై దయ వుంచి గత కొన్ని ఏళ్లుగా వివక్షతకు గురౌతు న్న మా ప్రాంతం గద్వాల, ఆత్మకూ రు వయా కొత్తపల్లి జూరాల మీదుగా చేయించి నిర్మించాలని కొత్తపల్లి గ్రామ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ వినతిపత్రం అందజేసి నారు..గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో సంబంధిత శాఖ మంత్రివ ర్యులతో మట్లాడి వనపర్తి జిల్లా ఆత్మకూరు గద్వాల జిల్లా వయా కొత్తపల్లి మీదుగా మంత్రాలయం వరకు జాతీయ రహదారి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని సరితమ్మ గ్రామస్థులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, గుంటిపల్లి,రేకులపల్ల,చెనుగోనిపల్లి,మదనపల్లి,శెట్టి ఆత్మకూరు, అగ్రహారం మరి యు గద్వాల ప్రాంత ప్రజలు తదితరులు ఉన్నారు.



# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా దేవి మంటపంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడవరోజు అన్నపూర్ణాదేవి గా అవతారంలో ప్రత్యేకపూజలు అభిషేకాలు అర్చనలు గ్రామ పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ వేదమంత్రాల మధ్య ఘనంగా జరుపుతున్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత జాటోత్ రాజశేఖర్, ప్రముఖులు కదుర్ల రవి ,కదుర్ల రాజు,భవానీ దీక్ష స్వాములు కదుర్ల మహేందర్ , ఇంద్రాల మనీశ్వర్,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఆర్థిక సహాయం అందజేసిన వాకిటి అనంతరెడ్డి

వలిగొండ ప్రజా గొంతుక వలిగొండమండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ వయోభారంతో బుధవారం మృతి చెందగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి పార్థివ దేహంసందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి మృతురాలి కుమారుడు ఎర్ర గుట్ట కు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహా యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త కొడితాల కర్ణాకర్, దామెర అంజయ్య, బుర్ర మల్లేష్, కొప్పుల బాలరాజు, జినుకల మల్లయ్య, లోతుకుంట రాములు, నల్ల రాములు, వెలిమినేటి పెంటయ్య, రెబ్బాస్ నరేష్, జినుకల నారాయణ, నల్ల రామచందర్, కొప్పుల దాసు, ఎండి దస్తగిరి, శివరాత్రి యాదయ్య, బత్తిని నరసింహ, బైకానీ బిక్షం, బద్దం భీమార్జున్ రెడ్డి, జినుకల నరసింహ, ఎర్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శికి..

కామ్రేడ్, ఎస్ కె. ముక్తర్ ఫాషా 5వ వర్ధంతి...జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24( ప్రజా గొంతుక): ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి కి కామ్రేడ్ ఎస్.కే. ముక్త కర్ ఫాషా ఐదవ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించానఐ ఎఫ్ టి యు, పి డి ఎస్యు, పి వై ఎల్, నాయకులుఈ సందర్భంగా .జమ్మి చేడు కార్తీక్ మాట్లాడుతూ..ముక్తార్ పాషా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు కార్యాలయంలో అర్పించడం జరిగింది 1978లో తన యొక్క చదువును డిగ్రీ ఫస్ట్ ఇయర్ లోనే వదులుకొని కార్మిక రంగం కోసం పనిచేయడం కోసం టైల్స్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసి వారి హక్కులను కాపాడుట కోసం యజమాన్యానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి వాళ్లకు సరియైనటువంటి న్యాయాన్ని అందించాడు అంతేకాకుండా బొగ్గు గని కార్మికుల్ని సినిమా థియేటర్లో పనిచేసేటువంటి కార్మికుల్ని ఇతరత్రా అనేక రకాల సంఘాలను ఏర్పాటు చేసి వారి హక్కులను కాపాడుకుంటూనే యజమాన్య అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఐక్యని చేసి పోరాటాలను నిర్వహించడం జరిగింది అంతేకాకుండా అంచలంచలుగా ఎదుగుతూ కార్మికరం గాని రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తి చేయడం జరిగింది. రాష్ట్ర నాయకుడిగా కూడా పనిచేస్తూనే అదే టైంలో ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకొని పనిచేస్తున్నటువంటి సందర్భంలో పనిచేస్తున్న సందర్భంలో అనారోగ్యానికి గురై ఐదు సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది కాబట్టి ఈరోజు తనకు సంతాపాన్ని తెలియజేస్తూ నివాళులర్పించడమైనది. ఈ కార్యక్రమంలో.. పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు. బీరల్లి దానయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు. హలీం పాషా, భీమేష్, ఆకే పోగురాకేష్, సాయికుమార్, సునీల్, బీరెల్లినాగరాజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## -గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ సేవ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్. డి.రాజు ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. ఎస్. డి. రాజు ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలు విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎస్.డి రాజు మాట్లాడుతూ..జాతీయ




సేవా పథకం 1969 సంవత్సరంలో ప్రారంభించబడిందని సంఘ సేవ విద్యార్థుల బాధ్యత అని ఒక మనిషి మరొక మనిషికి సహక రించడం మానవతాలక్షణం అని పరస్పర సహకారం పరోపకారం అనే వి సంఘ సేవలో భాగమని విద్యార్థులకు సూచించారు 1964-66 లో కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం 1969 సెప్టెంబర్ 24 అప్పటి విద్యాశాఖ మంత్రి డాక్టర్ వి.కే.ఆర్.వి .రావు 37 విశ్వవి ద్యాలయాల లో జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని ప్రారంభిం చారు అన్ని రాష్ట్రాల ముఖ్యమం త్రులను ఈ పథకం అమలు చేయాలని కోరారని విద్యార్థులకు వివరించాడు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎస్.డి రాజు లెక్చరర్స్,శ్రీదేవి, నెనవతులాలు,అయేషా,రాఘవేంద్ర,జయరాజ్,మహేష్,భరత్,సుప్రజ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది మోహన్,నరసింహ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ డివిజన్ లో జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన - ఎమ్మెల్యే బండారులక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్,ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కామన్ వద్ద 78 లక్షల రూపాయలతో జరుగుతున్న ఆర్ సి సిబాక్స్ డ్రైన్ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మరెడ్డి , స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించడం జరిగినదిఅనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను సూచించారు. పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఎక్కడ నాణ్యతలో రాజీ పడొద్దని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లోని ప్రతి కాలనీలో అభివృద్ధి ఉప్పల్ అభివృద్ధి అని దానికోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు . ఇంకాఈకార్యక్రమంలొ జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ ఏఈ శ్రవంతి, స్థానిక నాయకులు కటర్ల భాస్కర్, పైళ్ల ప్రవీణ్, సంతోష్ యాదవ్, రంగారెడ్డి, మల్లారెడ్డి, సతీష్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, బాబు, అజీమ్, శ్రీమన్నారాయణ, హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.




## దారి మల్లు తున్నయూరియా. చోద్యం చూస్తున్న అధికారులు ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శ సుధాకర్.

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్, నాచారం రైతుల పంటల ప్రయోజనార్థం వస్తున్న యూరియా బ్లాక్ కు తరలిస్తూ కొందరు ప్రైవేట్ డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారని , ఇదంతా చూస్తూ వ్యవసాయ శాఖ అధికారులు చూసినట్లు వ్యవహరిస్తున్నారని ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్ ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పంటల అదును దాటిపోతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కావడం లేదని ఒకవైపు రైతు తీవ్ర కష్టాల్లో ఉంటే వారిని పట్టించుకునే నాదుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు . మరోవైపు ప్రైవేట్ డీలర్ల చేతుల్లోకి వెళ్లిన యూరియాకు అదనంగా రేటు పెంచుతూ లింకులు అంటగడుతున్నారని అన్నారు . ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ జిల్లా నాయకులు నర్సింహులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు .



# బస్తీ దవాఖాన ద్వారా నాణ్యమైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ తో కలిసి కామారెడ్డి పట్టణంలోని హరిజనవాడ బస్తీ దవాఖానను సందర్శించి బస్తీ దవాఖానాలో అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి వైద్యులు మరియు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బస్తి దావకానకు వచ్చినటువంటి రోగులను బస్తీ దావకానాలో అందుతున్నటువంటి సేవలను అడిగి తెలుసుకుని వారికి బస్తీ దవాఖాన యొక్క ప్రాధాన్యతను వివరించి ఎలాంటి వైద్యసేవలు అవసరమైన తక్షణమే బస్తీ దవాఖానను సంప్రదించి వైద్య సేవలు పొందాలని సూచించారు. అలాగే అధిక వర్షాల వలన సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రితో పాటు ఆసుపత్రి పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బస్తీ దవఖానకు పక్కన నిర్మిస్తున్న బాలసదనం భవన నిర్మాణం పరిశీలించి నాణ్యతగా, వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యేలా పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాహసిల్దార్ జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలోని మత్స్యకార సంఘ అధ్యక్షులు. కార్యదర్శులు.

# బతుకమ్మ పండుగ నాడు చెరువుల వద్ద జాగ్రత్త వహించాలి

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ జిల్లాలోని అన్ని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులకు , కార్యదర్శులకు మరియు అధ్యక్షులు , జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు తెలియజేయునది తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “బతుకమ్మ పండుగ సంబరాలు” తేది : 21-09-2025 నుండి 30-09-2025 వరకు ప్రతి గ్రామములో నిర్వహిస్తున్నందున మీరు మీ సభ్యులు బతుకమ్మ వదిలే చెరువుల వద్ద బతుకమ్మ ఆడే మహిళలకు పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరుగకుండా స్థానిక చెరువుల వద్ద ప్రతి రోజు సాయంత్రం ప్రతి సంఘానికి 5 లేదా 10 మంది స్థానిక గ్రామ కార్యదర్శితో సమన్వయం చేసుకొని మహిళలు ఆడే బతుకమ్మ పండుగని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సమస్యలోనే సమాధానం కాత.ప్రవీణ్ కుమార్

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి సమస్య వచ్చినప్పుడు ఒంటరిగా కూర్చో, ప్రశాంతంగా ఆలోచించు నీకు ఉన్న అన్ని ప్రశ్నలకు సమాధానాలను ఈజీగా దొరుకుతాయి.. అయినా నీ ప్రశ్నకు సమాధానం దొరకకపోతే నీ సమస్యను విని నవ్వే పదిమంది దగ్గర చెప్పకుండా నీ ఒంటరితనాన్ని,నీ సమస్యను పంచుకునే ఒకే ఒక మిత్రుడు ఉండి ఉంటాడు.అతని దగ్గర ఆ సమస్యను పెట్టు



కచ్చితంగా నీ సమస్యకు సమాధానం దొరుకుతుంది.ఒక్కొక్కసారి నీకున్న సమస్య నీ కోణంలో పెద్దదిగా కనిపించవచ్చు.కానీ అదే సమస్య మిత్రుడు కోణంలో చాలా చిన్నదై ఉండొచ్చు కాబట్టి అక్కడే ఆ సమస్యను పెట్టీ వదిలేయ్...?

# బతుకమ్మ వేడుకల సందర్భంగా ఆటల పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 24 /కొత్తగూడెం: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని కొత్తగూడెం ఏరియాలోని సేవా సభ్యులు, లేడీస్ క్లబ్



సభ్యులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు ఆదేశాలు, సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి సూచనల మేరకు ఈ కార్యక్రమం బుధవారం జరిగింది.రామవరం, రుద్రంపూర్, ధన్బాద్, గౌతంపూర్ సేవా సభ్యులు, అలాగే లేడీస్ క్లబ్ సభ్యులు ఈ ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి మాట్లాడుతూ, పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 27న సాయంత్రం 6:30 గంటలకు ప్రగతివనంలో నిర్వహించే ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ వేడుకలలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ నెల 27న జరిగే వేడుకలకు ఉద్యోగులు, మహిళలు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీతా మురళి, సేవా సెక్రెటరీ వై. అనిత, ఇతర లేడీస్ క్లబ్, సేవా సభ్యులు పాల్గొన్నారు.



# ఆరోగ్యనాచురల్ఫుడ్స్సూపర్మార్కెట్ ను ప్రారంభించిన హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సింహ పూరి కాలనీ విజయచౌక్ లో ఆరోగ్య నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం మాట్లాడుతూ.... ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహజ ఆహారానికి ఉన్న ప్రాధాన్యత ఎంతో గొప్పదని నేటి వేగవంతమైన జీవనశైలిలో మనం తీసుకునే ఆహార పదార్థాలు రసాయనాలతో కలిసిపోతూ ఆరోగ్యానికి హానికరం అవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యకరమైన సహజ ఆహార పదార్థాలు అందించడానికి ఇలాంటి నాచురల్ ఫుడ్స్ సూపర్ మార్కెట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయనిప్రజలు ఆరోగ్యంగా ఉండేలా సహజ ఆహార వినియోగం పెరగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు,మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం25 సెప్టెంబర్2025

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు




గండీడ్ సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలో బిజెపి నాయకులు దేవి నవరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజు అన్నపూర్ణా దేవి గా అవతారంలో అమ్మవారిని పూజా కార్యక్రమంలో పగిడాల్ సాలానగర్ గ్రామాల బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సంగమేశ్వర్, బంటు కృష్ణయ్య, నరేష్, నవీన్, రాము, విష్ణు, భాను, వేణు, అజయ్, కృష్ణ చారి, నరసింహ, బి నర్సప్ప, బి రాములు, మల్లికార్జున్, నరేష్, బంటు కేశవులు, బంటు వెంకటేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు

# పిహెచ్ఈ స్థాయిలో ప్రసవాలపైదృష్టి

ప్రజ గొంతుక న్యూస్ సెప్టెంబర్ 24 /పాల్వంచ:జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) స్థాయిలో ప్రసవాలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌ఓ) డా. ఎస్. జయలక్ష్మి వైద్యాధికారులను ఆదేశించారు. ఈ రోజు ఐడీఓసీ పాల్వంచలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ఈ మేరకు సూచనలిచ్చారు. ఈ సమావేశానికి శిక్షణలో ఉన్న కలెక్టర్ సౌరభ్ శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల వైద్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గర్భిణుల ఏఎన్‌సీ (యాంటెనటల్ కేర్) నమోదు 100 శాతం సాధించాలని, ప్రతి గర్భిణికి హెమోగ్లోబిన్ (హెచ్‌బి%) పరీక్ష తప్పనిసరిగా నిర్వహించాలని డా. జయలక్ష్మి నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా డా. మధువరణ్, డా. స్పందన, డా. తేజస్వి మరియు డా. పుల్లారెడ్డి తమ అభిప్రాయాలు, సూచనలు పంచుకున్నారు. ప్రాథమిక స్థాయిలో ఆరోగ్య సేవల మెరుగుదల కోసం అందరూ సమన్వయంతో, నిబద్ధతతో పనిచేయాలని డీఎంహెచ్‌ఓ పిలుపునిచ్చారు.



# కాళిఘాట్ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. అన్న ప్రసాద్ కార్యక్రమం.. బూర్గుల నవీన్ కుమార్

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూరుగుల నవీన్ కుమార్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. కాళీఘాట్ దుర్గామాత అమ్మవారి సన్నిధిలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు.. బూర్గుల నవీన్ కుమార్ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గుండె మోని పార్వతాలు, యాదగిరి రాజు, పల్నాటి నరేష్, గణపురం రాజు, బూర్గుల నాగేష్, బూర్గుల పరమేష్, బూడిద నాగేష్, కుండే జంగిలి, కుండే వెంకటేష్, బూడిద సతీష్, మంచే మహేష్, మంచే వెంకటేష్, కోర్ర రాజు, జెల్లా మహేష్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది





# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫరూక్ ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 24)సూర్యాపేట: ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని 36వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫరూఖ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డి మార్ట్ వెనుక శ్రీనివాస కాలనీలో సూర్య సేన యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రులు మూడో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద జటంగి రవి రమణ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.దానాలన్నింటిలో అన్నదానం గొప్పదని అన్నారు. దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మురళి, మహేష్, రాకేష్, సందీప్, నాగేశ్వరరావు, బూర రాములు, పృథ్వి, నాగయ్య, సతీష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలి

బండారు రమేష్ సిపిఎం రాష్ట్ర నాయకులు వలిగొండ ప్రజా గొంతుక భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపి రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ అన్నారు బుధవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు కొనసాగాయి ఈ సమావేశాలకు హాజరైన రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందని కానీ దాన్ని రాజకీయాలకు వాడుకోకూడదని చెప్తున్నప్పటికీ దేశానికి పాలకులుగా ఉన్న బిజెపి మతం పేరుతో దేశంలో ప్రజల మధ్యన ఉద్రిక్తతలు సృష్టిస్తుందని అన్నారు మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలు అర్థం చేసుకోవడంతో పాటు దాన్ని ఓడించమే ఏకైక కర్తవమని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్టూరు బాలరాజ్ సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య గణపతి రెడ్డి కవిడే సురేష్ ఈర్లపల్లి ముత్యాలు మెరుగు వెంకటేశం కుర శ్రీనివాస్ కందడి సత్తిరెడ్డి గాజుల ఆంజనేయులు కల్కూర్ రామచందర్ దుబ్బ లింగం గర్దాసు నరసింహ దొడ్డి బిక్షపతి సిరిపంగి శ్రీరాములు శీలం ఇందిరా రాధారపు మల్లేశం ఎనుగుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఆది మహావిష్ణు దేవాలయాన్ని సందర్శించిన నల్లగొండగద్దర్‌నర్సన్న

ప్రజ గొంతుక న్యూస్ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ పరిధిలోని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయానికి నల్లగొండ గద్దర్ గాయకులు నర్సిరెడ్డి దంపతులతో శ్రీ ఆదిమహావిష్ణు స్వామివారిని దర్శించుకున్నారు.శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి వారికి సాదరంగా స్వాగతం పలికారు.గాయకులు నర్సిరెడ్డి దంపతులు స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.నర్సిరెడ్డి దంపతులను దేవాలయ ఛైర్మన్ వరకాంతం జంగారెడ్డి సాలువాతో సత్కరించారు.అదేవిదంగా దేవాలయాని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అల్లాపురం మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి దంపతులను దేవాలయ ఛైర్మన్ జంగారెడ్డి సాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రణంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్,కోశాదికారి కొయిగూర బాబు,శ్రీ సీతారామ చంద్రస్వామీ దేవాలయ ఛైర్మన్ పన్నాల రాజు రెడ్డి,బొమ్మ సాలయ్య, ఊదరి రమేష్,చింతల నర్సింహా,కుంటి యాదయ్య, కుంటి గణేష్,గట్టు మల్లేష్,గట్టు వెంకటేశం, చింతల గణేష్,బిట్టు రాము,జూపెల్లి శివ కొండ శివప్రసాద్ దేవాలయ పూజారి హరి పంతులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 24)సూర్యాపేట:కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమని పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పదో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు భూమి పూజ చేసి మాట్లాడారు. 30 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆచరణలో అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసే ఐదు లక్షల రూపాయలతో సత్వరమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చింత వెంకన్న, నాయకులు జానకి విల్సన్, వెక్కటి వెంకటరెడ్డి, శేఖర్ రెడ్డి, కనుక వెంకన్న, బొజ్జ సంజయ్, కట్ట నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు



# జీపీఓ. లు ధ్రువీకరణ చేస్తేనే కుల. ఆదాయం సర్టిఫికెట్లు ఇవ్వబడును. గాంధారి. తహసీల్దార్ వెల్లడి

కామారెడ్డి /గాంధారి. ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్. ఇటీవలే తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల్లో జీపీవోలు అధికార బాధ్యతలు చేపట్టారు. వారికి అప్పుడే పనులు కూడా అప్పజెప్పారు.ఇకపై కులం, ఆదాయ ధ్రువపత్రాలు పొందాలంటే.. జీపీవో జీపీ ఓ. లు ధ్రువీకరిస్తేనే.. తహసీల్దారు కార్యాలయం నుంచి ధ్రువపత్రాలు జారీ చేస్తారు.– ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం గవర్నమెంట్ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తహసీల్దారు రేణుకా చావన్? తెలిపారు.జీపీ ఓ సర్టిఫై ఎ ప్రాసెస్? ఇలా..ప్రజలు మొదట జీపీవో వద్దకు వెళ్లాలి.జీపీవో నుంచి ధ్రువీకరణ తీసుకోవాలి.తర్వాత ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవాలి.అటు పిమ్మట ఆ దరఖాస్తు తహసీల్దారు కార్యాలయానికి చేరుకుంటుంది.తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ ఇన్?స్పెక్టర్? పరిశీలించి, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు.ఇక చివరగా తహసీల్దారు తహసీల్దార్ పరిశీలించి సంతకం చేస్తారు.తహసీల్దారు సంతకం పూర్తయ్యాక.. ఆన్?లైన్?లో ధ్రువపత్రాలను డౌన్?లోడ్? చేసుకోవాల్సి ఉంటుంది.జీపీ ఓ. సర్టిఫైఎ కొత్త నిబంధనలు పాటించాలి : రేణుకా చావన్, తహసీల్దారు (గాంధారి)ప్రభుత్వం కొత్తగా నిబంధనలు తీసుకొచ్చింది. తాజా ఉత్తర్వుల ప్రకారం.. అయా గ్రామాల ప్రజలు తమకు కావాల్సిన ధ్రువపత్రాల కోసం మొదట జీపీవోను సంప్రదించాలి. ఆ తర్వాతే ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవాలి. లేదంటే వాటిని తిరస్కర



# యువకుడు దుర్మరణం, భార్యాభర్తలకు తీవ్ర గాయాలు



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 24 /కొత్తగూడెం: మంగళవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చంద్రుగొండకు చెందిన మహమ్మద్ సాజిద్ పాషా (27) దుర్మరణం చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కొత్తగూడెం ఫిల్టర్ బెడ్ సమీపంలో చోటుచేసుకుంది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, మహమ్మద్ సాజిద్ పాషా (%ూ/శీ% ఇస్మాయిల్) తన మోటార్‌సైకిల్ (%ఝూ-04-ఱ=%-5185)పై కొత్తగూడెం వైపు వస్తుండగా, అదే సమయంలో ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం బైనగూడెం గ్రామానికి చెందిన రేరాకుల చెన్నారావు (42, %ూ/శీ% సీతయ్య) తన భార్యతో కలిసి మరో మోటార్‌సైకిల్ (%ఝూ-28-దీ%-7039)పై పెనగడప వైపు వెళ్తున్నారు. రాత్రి సుమారు 9:10 గంటల సమయంలో, భారీ వర్షం కురుస్తున్నందున చెన్నారావు తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ సాజిద్ పాషా మోటార్‌సైకిల్‌ను బలంగా ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో సాజిద్ పాషా ముఖం, ఇతర శరీర భాగాలపై బలమైన దెబ్బలు తగిలాయి. ప్రమాదం జరిగిన వెంటనే టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ ఘటనా స్థలానికి చేరుకుని, అంబులెన్స్‌లో క్షతగాత్రులందరినీ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాజిద్ పాషా రాత్రి 9:45 గంటలకు మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. తీవ్రంగా గాయపడిన చెన్నారావు, అతని భార్యను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.ఈ ఘటనపై మహమ్మద్ సాజిద్ పాషా బంధువులు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ డి. ప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సద్దుల బతుకమ్మ పండుగ

## ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్.




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు బతుకమ్మ పండుగ సందర్భంగా ఈరోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ రమేష్ పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు సంబంధించి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, పట్టణ పరిధిలోని బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించి ఎలాంటి ఆటుపోటు లేకుండా పండుగ వాతావరణాన్ని ప్రశాంతంగా జరుపుకునేలాగా ఏర్పాట్లు సమకూరుస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ,రాజ్ కుమార్ , శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పత్తి దిగుమతి పై ఉన్న 11 టాక్స్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: పత్తి దిగుమతి పై ఉన్న 11% టాక్స్ రద్దు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, టాక్స్ రద్దు నిర్ణయం కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చడానికేనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అన్నారు. బుధవారం కాటాయిగూడెం శాఖ సమావేశం కాక కృష్ణ అధ్యక్షతన కాటాయగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత వాణిజ్య విధాన రూపకల్పనలో రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించబోమని ఆగస్టు ఏడున ప్రధానమంత్రి చెప్పారు . ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుండి మాట్లాడుతూ రైతులు, పశు పోషకులు, మత్స్యకారులు



రక్షణ కోసం గట్టి గోడలుగా నిలుస్తామని చెప్పారు. నాలుగు రోజుల్లో మాట మార్చి ఆగస్టు 19న పత్తి దిగుమతులపై ఉన్న 11% సుంకాన్ని ఎత్తివేసి మొదట అక్టోబర్ 31 వరకు అని తర్వాత డిసెంబర్ 31 వరకు పొడిగించారు. మాటలు మాత్రం రైతులకు చెబుతూ కార్పొరేటర్లకు లాభం వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల దసరా తర్వాత పత్తి తీసే రైతులు దేశవ్యాప్తంగా నష్టపోతారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,72,937 ఎకరాలలో పత్తి పంట సాగు లో ఉందని, దీనిలోంచి 26 లక్షల 56 వేల 140 క్వింటాళ్ల పత్తి దిగుబడి రానట్లు వ్యవసాయ శాఖ అంచనా కట్టింది. ఈ రైతాంగం ప్రభుత్వ నిర్ణయం వల్ల పూర్తిగా నష్టపోయే పరిస్థితి కనపడుతుందిని, 2025 – 26 కు గాను ప్రభుత్వం నిర్ణయించిన సీసీఐ మద్దతు ధర 8110 రూపాయల కంటే తక్కువ ధరకే విదేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని పత్తి దిగుమతి పై 11% సుంకాన్ని కొనసాగించాలని కోరారు. ఇప్పటికే ఎరువుల మీద సబ్సిడీలో 60000 కోట్ల రూపాయలు కోత పెట్టిన ప్రభుత్వం యూరియా అందకుండా రైతాంగాన్ని ఇబ్బంది పెడుతుందని తద్వారా దిగుబడులు తగ్గి వ్యవసాయ రంగ నిర్వీర్యం అయిపోవడానికి ప్రభుత్వం తెర వెనుక నుండి నుంచి కృషి చేస్తుందని ఆయన విమర్శించారు. రైతాంగం పట్ల పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట చెబుతూ రైతాంగాన్ని దెబ్బతీస్తున్నారని, రైతాంగం వీరికి గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు కాక కృష్ణ, మర్మం సమ్మక్క, కొరసా నాగరాజు, సర్వేశ్వరరావు, శ్రీరాములు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండల కేంద్రంలో ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు బుధవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్పందన, ఏఆర్ఐ అనితతో పాటు కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది పాల్గొన్నారు. వారు రంగు రంగుల పూలతో సాంప్రదాయ రీతిలో



బతుకమ్మను పేర్చారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడి, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ పండుగను తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా అభివర్ణించారు. ప్రతి సంవత్సరం ఉద్యోగులందరూ కలిసి ముందస్తు బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం ఆనందకరమని, కార్యాలయం వాతావరణం పండుగ శోభను దాల్చిందని పేర్కొన్నారు. ఉత్సవాలలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందాన్ని పంచుకున్నారు....

# వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం ఇవ్వాలిటీఎస్ జెఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో పలు జర్నలిస్టు సంఘాల నాయకులు కమిటీల సభ్యులు యూనియన్లకు అతీతంగా మండల కేంద్రంలో జాతీయ రహదారి పైన నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో,నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని




కోరారు. ప్రెస్ క్లబ్ సొంత భవనాలు లేక జర్నలిస్టు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వేళల్లో లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి ప్రత్యేక సౌకర్యాలు పొందుకుంటున్నారని గుర్తు చేశారు. అలాంటిది ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిలో కొనసాగుతూ ఉచిత సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించకపోవడం సరేంది కాదన్నారు. ప్రభుత్వాలు కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాలను గుప్పెట్లో పెట్టుకొని ఆయా సంస్థలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరిందనుకోవడం బాధ్యతారహిత విధానంతో ఉండడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల జీవితాలతో ఆడుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎటువంటి ఖర్చు లేకుండా ఆసుపత్రి సేవలు అందుకునే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసేవి విషయంలో జాప్యం చేయకుండా వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు అన్ని యూనియన్ల కమిటీ సభ్యులతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో..లింగంపల్లి నాగబాబు (ప్రజా దర్బార్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు (నవతెలంగాణ) అలుగుబెల్లి వెంకటరెడ్డి,ఎస్. ఉపేందర్ (ఆంధ్రజ్యోతి) గోపి (మెట్రో) గుంటి శ్రీనివాస్ (ప్రజాపక్షం) దుస్స చంద్రశేఖర్ (నిజం చెబుతాం) బంగారు శ్రీను (సూర్య) ఇంకా పలు దినపత్రికలో కొనసాగుతున్న జర్నలిస్టులు పాతకోట్ల నాగరాజు,శ్రీనివాస్ గౌడ్, నాగులు మీరా,ఖాదర్, సోమయ్య,సందీప్, సతీష్, ,యాతాకుల మధుసూదన్, రవి చందు తదితరులు పాల్గొన్నారు



## శంషాబాద్‌లో బీజేపీకి షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన
# సీనియర్ నేత కొలను ప్రదీప్ రెడ్డి

కొలను పూర్ణచందర్ రెడ్డి పార్టీ చేరికకు కేటీఆర్ సానుకూల స్వాగతం ప్రజా గొంతుక. శంషాబాద్ శంషాబాద్ మున్సిపాలిటీలో బీజేపీకి ఎదురులేని దెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో సీనియర్ నేతగా ఉన్న కొలను ప్రదీప్ రెడ్డి, కొలను పూర్ణచందర్ రెడ్డి మంగళవారం బీజేపీ నుండి రాజీనామా చేసి బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి)లో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఈ చేరిక జరిగింది. బీఆర్ఎస్ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొలను ప్రదీప్ రెడ్డిని కొలను పూర్ణచందర్ రెడ్డి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేటీఆర్ మాట్లాడుతూ శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుంది" అని పేర్కొన్నారు. కొలను ప్రదీప్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బూరకుంట సతీష్, బూరకుంట మహేష్, కొనమోళ్ల శ్రీనివాస్, సెలవేంద్రి వెంకట్ రెడ్డి, చిన్న గండు రాజేందర్, మాజీ కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, మంచర్ల శ్రీనివాస్, వీరమళ్ల హనుమంత్ ముదిరాజ్, మంచర్ల మోహన్ రావు మరియు శంషాబాద్ మండలం, మున్సిపల్ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్,ల పార్టీ నుండి తెలంగాణ జాగృతిలో భారీ చేరికలు

మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ కప్పటి పాండురంగారెడ్డి తన అనుచరుల తో భారీ చేరికలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలనికి చెందిన కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...సామాజిక తెలంగాణే లక్ష్యం గా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు వీడి జాగృతిలో భారీగా చేరికలు ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో సామాజిక తెలంగాణతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిఆర్ఎస్ కు చెందిన నాయకులు,కార్యకర్తలు బుధవారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో చేరారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ, ఆద్వర్యంలో కవిత సమక్షంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు వివిద పార్టీల నాయలులు కార్యకర్తలు బంజారా హిల్స్ లోని పార్టీ కార్యాలయం లో బుధవారం ,బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొల్లారం వెంకట్రాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకురాలు వేదభవాని, కందుకూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సభావట్ గణేష్ నాయక్,




మాజీ ఎంపిటిసి ఎచ్ ఉండెల బాబురావు,యూత్ వింగ్ మాజీ మీడియా కోఆర్డినేటర్ శివరామక్రిష్ణా రెడ్డి పాటు సుమారు 200 మందికి పైగా జాగృతి తీర్థం పుచ్చుకున్నారు. జాగృతి అధ్యక్షురాలు కవిత బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జాగృతి బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు. కప్పాటి పాండురంగారెడ్డి, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డిలు తదితరులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం ఆలుపెరగని పోరాటం చేశామని గుర్తు చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఏ ఆదేశాలిచ్చిన సామాజిక తెలంగాణ కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో జాగృతి నాయకులు నవీన్ చారి అర్చన సేనాపతి,కోల శ్రీనివాస్,కంచర్ల శివారెడ్డి, సంపత్ కుమార్,రవీందర్ ముదిరాజ్,భూషణ్ గౌడ్ జంగయ్య గౌడ్ కిరణ్ కుమార్,యాదగిరి, శ్రీనివాస్, నవీన్ గౌడ్,అమ్రీన్ సుల్తానియా,లావణ్య తదితరుల పాల్గొన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్

## 2025-26 ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు అధికార
# యంత్రాంగం సంసిద్ధుల అవ్వాలీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 24అక్టోబర్ మొదటి వారం నుంచి ఖరీఫ్ వరి ధాన్యాన్ని సేకరించుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో 2025– 26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణ సన్నద్ధతపై జిల్లా సేకరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ%ౌ%గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక




ద్వారా కొనుగోలు ప్రక్రియ జిల్లాలో కొనసాగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు 2,389 రూపాయలను, సాధారణ రకానికి క్వింటాకు 2,369 రూపాయలను కనీస మద్దతు ధరగా నిర్ణయించినట్లు చెప్పారు.. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఖరీఫ్ లో 04 లక్షల 23 వేల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి కానుందని చెప్పారు. మిల్లులు సిద్ధంగా ఉన్నాయని సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. మిల్లుల టాగింగ్, తనిఖీ పై దృష్టి సారించాలన్నారు. ధాన్యం తరలించే వాహనాలన్నిటికీ జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ధాన్యం తరలించే విషయంలో లారీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గోతాముల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గత సీజన్లో మిల్లులకు 5,67,841 మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా, 3,82,502 మెట్రిక్ టన్నుల సీమర్ బియ్యం మాత్రమే వారి నుంచి వచ్చిందని, ఇంకా 1,58,497 మెట్రిక్ టన్నుల %జవీ=% బియ్యం రావాల్సి ఉందని దీనిని త్వరితగతిన రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,ఏడి అగ్రికల్చర్ దేవ్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారి, సుధాకర్ రవాణా శాఖ అధికారి, వెంకన్న కో–ఆపరేటివ్ అధికారి కరుణాకర్జిల్లా పౌర సరఫరాల అధికారి, నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, అడిషనల్ డిఆర్డిఓ, సరస్వతి మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం25 సెప్టెంబర్2025

# దుమ్ముగూడెం లో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యం తెలుసుకోవాలని సూచించారు. 1969లో మహాత్మా గాంధీ గారి జన్మ శతాబ్ది సందర్భంగా, గాంధీ సిద్ధాంతాలను యువతలో విస్తరించేందుకు, సేవాభావాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. "విద్యార్థి దశలోనే సమాజ సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి ముందడుగు వేయడం చాలా ముఖ్యం" అని అన్నారు. విద్యార్థులు స్వచ్ఛత, క్రమశిక్షణ, పౌర బాధ్యతలు అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.సీనియర్ తెలుగు అధ్యాపకులు కె.పి.డి. వరరాజు మాట్లాడుతూ, విద్యార్థులు తమ గ్రామాల్లో పెద్దలకు పేరు రాయడం నేర్పించడం ద్వారా అక్షరాస్యత (%ాఓవత్ఝఎం%) పెంపొందించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు గ్రామ ప్రజలతో మమేకమై వారి అభివృద్ధికి తోడ్పడితే నిజమైన %చీూ% వాలంటీర్స్ అవుతారని అన్నారు.సీనియర్ బోటనీ అధ్యాపకులు పవన్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తమ ఇల్లు, పాఠశాల, కళాశాల, గ్రామాలను శుభ్రంగా ఉంచే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. "శుభ్రతలోనే ఆరోగ్యం ఉంటుంది, ఆరోగ్యంలోనే అభివృద్ధి ఉంటుంది" అని అన్నారు. తరగతి గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడం విద్యార్థుల సమష్టి బాధ్యత అని గుర్తు చేశారు.తరువాత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటే "నాట్ మీ బట్ యు" అనగా వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలే ముఖ్యమైనవి" అని వివరించారు. ఎన్ఎస్ఎస్ భారత ప్రభుత్వ యువజన శక్తి, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ముఖ్యమైన యువజన సేవా కార్యక్రమమని, విద్యార్థుల్లో సామాజిక సేవా భావన, జాతీయ సమైక్యత పెంపొందించడమే దీని లక్ష్యం అని పేర్కొన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, సహకార భావం, సామాజిక బాధ్యత నేర్చుకుని మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ మల్లెల శ్రీనివాసరావు ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# భోగాపురం గిరిజనుల పోడు
## భూములకు పట్టాలు మంజూరు చేయాలి

వెంకటాపురం సెప్టెంబర్ (24) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం,బోదాపురం(జి) సర్వే నెం.38లో ప్రభుత్వ భూములను 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటు న్న ఆదివాసీ రైతులకు భూమి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక తహసీల్దార్ గారికి బోదాపురం గిరిజనులు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్ పరిధిలోని గిరిజన హక్కులను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ, ఫారెస్ట్ అధికారులు కుట్రపూరితంగా పోడు భూముల నుండి ఆదివాసులను తరిమికొడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. బోదాపురం సర్వే నెం.38లో 115 మంది ఆదివాసీ రైతులు 20 ఏళ్లుగా సాగు చేస్తున్నా, వారు వేసిన పంటలను అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేయడం దారుణమని విమర్శించారు. ఫారెస్ట్ భూమి పేరుతో ఆదివాసుల జీవితాలతో ఆటలాడటం, అక్రమ కేసులు నమోదు చేసి వేధించడం ఆపాలని, గిరిజనులు ఈ నేల, అడవులకు అసలైన హక్కుదారులని గుర్తించి ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కంతి చంద్రరావు, చింత సమ్మయ్య, పొడెం సత్తిబాబు, ఇర్ప శ్రీనివాసరావు, సోడి సారయ్య, పోడెం నవజీవన్ బాబు, సోడి కృష్ణ, కంతి ప్రశాంత్, కట్టం సూరయ్య, కారం సురేష్, తెల్లం ఆనంద్కుమార్, రేగ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గిరిజన రైతులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన:

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి . ప్రజాగొంతుక//నర్సాపూర్// సెప్టెంబర్24// మెదక్ జిల్లా నర్సాపూర్ (పట్టణ)మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని ఆయన అన్నారు. అందుకు గాను ప్రభుత్వం నుండి 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు ఈ నిధులతో అంతర్గత రోడ్లు,కాలువలు,నీటి సౌకర్యాలు,వీధి దీపాలు మరియు మౌలిక వసతులు మెరుగుదలకు ఉపయోగపడతాయన్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,జిల్లా మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ,జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వివేక్ వెంకట్ స్వామికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ...



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి., ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దంపతులు...తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మూడవ రోజు సాయంత్రం కలెక్టరేట్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకలలో కలెక్టర్ సతీమణితో కలిసి ప్రత్యేకంగా పూజలు చేశారు.ఈ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం విద్యార్థినులు వైద్య శాఖ ఉద్యోగినులు సిబ్బంది అందరూ పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట పాటలతో సందడి చేసారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం ఖమ్మంచే జారీ చేయనైనది.





# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఆర్థికసహాయంఅందజేత

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన ఏలుకరాజు సత్యనారాయణ అనారోగ్య లోచన పోయినందుకు దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన ఎస్.కె రంజాన్ అనారోగ్యంతో చనిపోయినందుకు వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 15వేల రూపాయలు రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకులు ట్రస్ట్ సభ్యులు ఎం ఏ ఖయ్యం,నల్ల నరసింహ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి,బొమ్మ మైసయ్య, ఒక్క శ్రీనాథ తాగుళ్ల చంద్రయ్య దోర్నాల శ్రీనివాస్ ఒక్క నరసింహ గడ్డ సత్తయ్య తాగుళ్ల బాలరాజు పన్నాల రాజిరెడ్డి వర్కాల మహేందర్ గౌడ్ సురుగు శ్రీనివాస్ బొంగు సాయికుమార్ రాసాల జంగయ్య చీమర్ల లింగయ్య మల్కాపురం తిరుమల్ ఎస్.కె హాజరత్ కుంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.ఖయ్యం మాట్లాడుతూ నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు




# ధర్మసాగర్ సీఐగా శ్రీధర్ రావు బాధ్యతలు స్వీకరణ

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో కొత్త సర్కిల్ ఇన్స్పెక్టర్గా కె. శ్రీధర్ రావు బుధవారం మధ్యాహ్నం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బంది ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. ధర్మసాగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ రావు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించే ప్రయత్నం చేస్తానని, నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని, ప్రజల సహకారంతో సమాజంలో శాంతి శ్రేయోభిలాష వాతావరణం నెలకొల్పుతానని తెలిపారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందిస్తానని చెప్పారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సహచర పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు....



# అపద్బాందవుడు శరత్ కుమారుడు...

చాపలగూడెం గ్రామ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ అన్న.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చాపలగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన బైండ్ల రాములు అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం తెల్లవారుజామున మరణించారు. ఈ విషయాన్ని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి దృష్టికి కెఎస్ఆర్ ట్రస్ట్ కమిటీ సభ్యులు, చాపలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య ద్వారా తీసుకపోవడం జరిగింది. మానవత్వ హృదయంతో తక్షణమే స్పందించి తాను అందుబాటులో లేకపోయినా కెఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులతో ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం కొరకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.రాములు ఆరోగ్యం బాగు కొరకు గతంలో ఆ కుటుంబానికి కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అండగా నిలిచారని గుర్తు చేశారు.ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దయ్య,సత్తయ్య,బైండ్ల బాలకృష్ణ, రామచంద్రయ్య,గోపాల్, మొగులయ్య,బాబు,ఉన్నారు.

# రెండవ రోజు సంతాన లక్ష్మి గా

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో రెండవ రోజు శ్రీ లక్ష్మీ అమ్మవారు సంతాన లక్ష్మి గా భక్తుల కు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేక, పూజా కార్యక్రమాలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, నరసింహాచార్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో "అక్షర జ్యోతి" పత్రిక ఆవిష్కరణ







ప్రజా గొంతుక న్యూస్/ చిన్నంబావి మండలం/సెప్టెంబర్ 25 చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్జీవో) సభ్యులు హైదరాబాదులోని బీసీ సాధికారిక భవనం లో " అక్షర జ్యోతి దినపత్రిక" ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాములు, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి పటేల్, జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య ఆధ్వర్యంలో "అక్షర జ్యోతి పత్రిక" ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండలం నుంచి సభ్యులం పాల్గొనడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సామాజిక వార్తలు అందించడమే లక్ష్యంగా "అక్షర జ్యోతి పత్రిక " వెలసినది అని అన్నారు. సమ సమాజం స్థాపనలో భాగస్వాములు కాబోతున్న "అక్షర జ్యోతి పత్రిక "కు ముఖ్య అతిథులుగా వచ్చిన వారందరూ శుభాభివందనములు తెలియజేశారు. నిజాన్ని నిర్భయంగా రాయడమే "అక్షర జ్యోతి పత్రిక" లక్ష్యం అని అన్నారు. ఈ యొక్క అక్షర జ్యోతి పత్రిక ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ మానవ హక్కుల కమిటీ వివిధ రాష్ట్రల అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగుల భద్రయ్య, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాములు, కర్ణాటక రాష్ట్రా అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి పటేల్, రాష్ట్ర పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, అఖిలభారత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు పోలిశెట్టి విశ్వనాథం రెడ్డి, హైకోర్టు మాజీ హోంశాఖ ఏజీపీ గౌతమ్ కుమార్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ శివ వీరారెడ్డి, తెలంగాణ జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మిడాల మురళి, మాంచాలక్క, వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మేధావులు, జర్నలిస్టులు, మాజీ ఐఏఎస్, ఐపీఎస్, అధికారులు, న్యాయవాదులు, జాతీయ ప్రతినిధులు, జిల్లా ప్రతినిధులు, తాలూకా ప్రతినిధులు, అందులో భాగంగానే నాగర్ కర్నూల్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి జిల్లా అధ్యక్షులు చారకొండ బాబు, వనపర్తి జిల్లా, చిన్నంబావి మండలం నాయకులు డేగ శేఖర్ యాదవ్, కోళ్ల అంజి, తగరం ఉగ్ర నరసింహ పాల్గొన్నారు. అక్షర జ్యోతి పత్రిక ఆవిష్కరణ వచ్చిన ఎన్ ఎచ్ ఆర్ సి కుటుంబ సభ్యులకు, మేధావులకు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్

సేవలాల్ వారసులు ఐక్యంగా ఉండాలని పిలుపు రంగా రెడ్డి జిల్లా బ్యూరో. ప్రజా గొంతుక రావిచెడు గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెలకుంట తండాలో జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ ఇరుముడి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సేవలాల్ వారసులు అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సేవలాల్ వారసత్వాన్ని కొనసాగించడం తమ బాధ్యతగా భావించి, రానున్న తరాలకు ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం గిరిజనులపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కొనేందుకు గిరిజనులు ఒక్కతాటిపైకి రావాలని, తమ జాతిపై జరుగుతున్న అన్యాయాలను ఖండించేందుకు ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ, కృష్ణ నాయక్, ధర్మ, హుణ్య, తిరుపతి, భీమ్లాల్, గాస్య భాస్కర్, సందీప్, వినోద్, శంకర్, స్వాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చిందని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మెగా హెల్త్ క్యాంపు కి ప్రజల నుండి మంచి స్పందన లభించిందని కొనియాడారు.బుధవారం నిర్వహించిన వైద్యశిబిరంలో జనరల్ మెడిసిన్,పీడియాట్రిక్స్,జనరల్ సర్జరీ,ఆర్థోపెడిక్స్,గైనకాలజీ డాక్టర్స్ ఆధ్వర్యంలో 400 మందికి స్క్రీనింగ్ చేయడం జరిగిందని తెలిపారు.అందులో 40 మందికి సాధారణ రక్త పరీక్షలు చేయడం జరిగింది.ముగ్గురు చిన్నారులకి పెరుగుదల లోపం మరియు 5 మంది గర్భిణులకు ఎనీమియా ఉందని గుర్తించి తాండూర్ మచ్ కి పంపించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,ఘనపురం వెంకటయ్య గౌడ్,సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ ఆనందం,మొరా వెంకటయ్య,యూత్ అధ్యక్షులు జంగయ్య,వైద్య సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు



# రీజనల్ రింగ్ రోడ్డును అలైన్మెంట్ మార్పు చేయాలి

" సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం మందల్లగూడెం సింగరాయ చెరువు తూర్పు గూడెం కుంట్ల గూడెం త్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోయిన రైతులతో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ ను మార్పు తదితర సమస్యలపై సిపిఎం పార్టీ డిమాండ్ రైతులతో మాట్లాడకుండా గ్రామసభలు నిర్వహించకుండా భూ సేకరణ ఎలా చేస్తారని ప్రశ్నించగా బలవంతంగా రైతుల భూములను తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నారు రైతుల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరిస్తున్నాము ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు కొండే శ్రీశైలం చప్పిడి రాఘవరెడ్డి బోరం శ్రీనివాస్ రెడ్డి మాజీ సింగల్ విండో డైరెక్టర్ బోరం నర్సిరెడ్డి చప్పిడి లక్ష్మారెడ్డి గ్రామ రైతులు మామిడి జంగారెడ్డి వల్లూరి భోగయ్య వెలగ నర్సిరెడ్డి జంగిలి కృష్ణ చప్పిడి భూపాల్ రెడ్డి మంద బుచ్చిరెడ్డి చప్పిడి రఘునాథరెడ్డి కందటి వంశి రెడ్డి గంగాదేవి నరసింహ మంద భూపాల్ రెడ్డి సుర్కంటి ప్రభాకర్ రెడ్డి చిందం శ్రీను భాస్కర్ రెడ్డి కొండే లింగయ్య అంజయ్య చప్పిడి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైభావంగా పూజలు .. అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 24) సంస్థాన్ పాపన్నపేట లో దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అర్చకులు విశ్వనాథం,నవీన్ శర్మ లు దుర్గ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యువసేన యూత్ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన బీజేపీ యువ నాయకుడు ప్రశాంత్



మర్యాదపూర్వకంగా బొకేతో సత్కారం యువతే దేశ బలం అని ప్రధాని వ్యాఖ్యప్రజా గొంతుక:న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోడీని బీజేపీ యువ నాయకుడు ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి పూల బొకేతో సత్కరించారు.ఈ సందర్భంలో ప్రధాని మాట్లాడుతూ యువతే భారతదేశానికి నిజమైన శక్తి అని, పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తే వారికి పదవులు స్వయంగా వెంబడిస్తాయని పేర్కొన్నారు. యువ నాయకుల కృషి, నిజాయితీతో దేశ అభివృద్ధికి దోహదపడాలని ప్రధాని నరేంద్ర మోడీ హితవు పలికారు.

# బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ వాసిని రెడ్డి.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ :మెదక్ జిల్లా.శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి అమ్మవారిప్రత్యేక పూజలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారి గంగాధర్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండలు శివ్వంపేట్ మండల నాయకులు మన్నే శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, నరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.



# గర్భిణులు పౌష్టికారం తీసుకోవాలి

అంగన్వాడి సూపర్వైజర్ మంజుల ప్రజా గొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 24)గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారని పాపన్నపేట సెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ మంజుల పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్లంపేట అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ కవిత ఆధ్వర్యంలో సామూహిక సిమంతాలు నిర్వహించారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గర్భిణీలు పాల్గొన్నారు.





# సుంకవల్లి ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

ప్రజా గొంతుక సెప్టెంబర్ 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి అశ్వారావుపేట మండల కేంద్రం ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సుంకవల్లి వీరభద్ర రావు.ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి పూలమాల వేసి సాలువ తో సన్మానించిన ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సురభి రాజేష్,మడకం చిరుమప్ప, వెలకం వెంకటేష్ మరియు నరి మేకల పాల్గొన్నారు.

# చెన్నారావుపేట బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 24 సెప్టెంబర్ 2025.బీఆర్ఎస్ మండల పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు నాయకులకు పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు.మార్పులో భాగంగా నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా దొంతి మాధవ రెడ్డి గారిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి అదో గతిపాలైందనీ,బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు శాసనసభ్యునిగా నేను స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీలు, సర్పంచులు మరియు జెడ్పిటిసిలు గెలిపించుకోవడంతో పాటు చెన్నారావుపేట మండల సమగ్ర అభివృద్ధికి ఒక విజన్ తో ప్రణాళిక బద్ధంగా పనిచేశామని , మండలంలోని అనేక గిరిజన తండాలకు గ్రామాలకు బీటి రోడ్లు, సీసీ రోడ్డు,రైతువేదికలు, హెల్త్ సబ్ సెంటర్స్ లాంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామాల మౌలిక వసతులను అభివృద్ధి చేసామని , ప్రత్యేక నిధులతో చెన్నారావుపేట మండలంలో బ్రిడ్జిలను చెక్ డ్యాములను డబుల్ రోడ్లను,సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసామని,మండల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవతో ఎస్ డి ఎఫ్ నిధుల తీసుకువస్తే ,గెలిచిన ఎమ్మెల్యే వాటిని రద్దు చేయించాడని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నర్సంపేట నియోజకవర్గం లో దాడులు ,దౌర్జన్యాలు కబ్జాలు, కమిషన్లు కేసులు,కార్ల కాన్వాయ్ తప్ప అభివృద్ధి శూన్యమని,రైతులకు 50% సబ్సిడీ పైన వ్యవసాయ పరికరాలను అందించే పథకం తీసుకువస్తే నా పైన కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టారని,నేను తీసుకువచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నది ఆ నిధులతోనే కొత్త జీవోలు తీసుకు వస్తున్నారని,రైతులకు యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనీ,యూరియా బస్తాలు కోసం చిన్నపిల్లలు ,మహిళలు,రైతులను నెలల తరబడి క్యూలైన్లో నిలబెట్టినారనీ, రైతులకు యూరియా సరిపడ అందక పంటల దిగుబడి కోల్పోయారని,పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసి చెన్నారావుపేట మండల పై గులాబీ జెండా ఎగరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో: ఆర్ ఎస్ ఎస్ స్టేట్ మాజీ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షుడు.మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి పిఎసిఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు,ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శిలు, మండల.ఉపాధ్యక్షులు,యూత్ నాయకులు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు.గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.













# హాలియా మున్సిపాలిటీలో వార్డ్

## ఆఫీసర్లకు ఘన వీడ్కోలు సన్మాన సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: సెప్టెంబర్:24హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో నేడు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించిన తొమ్మిది మంది అధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల రెవెన్యూ శాఖలో జిపిఓలుగా బదిలీఅయ్యి, 06-09-2025 నాటికి తమ కొత్త విధుల కోసం రిలీవ్ అయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం నందు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ ఆఫీసర్లు తమ మున్సిపాలిటీలో సేవా కాలం గురించి అనుభవాలను పంచుకున్నారు.మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి ప్రసంగిస్తూ, వార్డ్ ఆఫీసర్లుగా హాలియా మున్సిపాలిటీలో చూపిన కృషి, నిబద్ధతను ప్రశంసించారు. అలాగే, రెవెన్యూ శాఖలో కొత్త పదవిలో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి, మరింత ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చివరిగా రిలీవ్ అయిన వార్డ్ ఆఫీసర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.



# బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న జిల్లా. కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకరు బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మార్గదర్శకత్వంలో జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో బతుకమ్మ పండుగలను నిర్వహించడం జరుగుతుంది. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ పండుగలో విద్య, పే అండ్ అకౌంట్స్, స్టేట్ అడిట్ మరియు ఇంటర్మీడియట్ విద్యాశాఖల ఉద్యోగులు పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మలతో సాంప్రదాయక దుస్తులతో హాజరై బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బతుకమ్మ ఆడి అలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంలో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉందని రాష్ట్రవ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్న ఈ బతుకమ్మ పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# గ్రామంలో ఘనంగా దుర్గ దేవి శరన్నవరాత్రులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం రామాజిపేట గ్రామంలో శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. దుర్గాదేవి సేవా సమితి (ఇప్ప దగ్గర) ఆధ్వర్యంలో శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజు అన్నపూర్ణ దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. పురోహితులు చెరుకు రాజేశ్వర శర్మ మాతలచే సామూహిక కుంకుమ పూజలు జరిపించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ దేవాలయం దగ్గర గల నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత పల్లకి సేవ ఘనంగా జరిగింది. భవాని దీక్ష పరులు భగవాన్ నామ స్మరణ చేస్తూ గ్రామ పురవీధుల గుండా పల్లకి సేవ కన్నుల పండుగగా జరిగింది. మహిళా భక్తులు మంగళహారతులతో అమ్మవారికి స్వాగతం పలుకుతూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు మరియు శ్రీ దుర్గా దేవి సమితి సభ్యులు భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు



# సొంత ప్రయోజనాల కోసం పార్టీ మార్పు...

పాండు రంగారెడ్డికి పార్టీలు మారడం కొత్తేమి కాదు గుర్తింపు రావాలంటే... ప్రజల వైపునుండే వస్తుంది పాండురంగ రెడ్డి పార్టీ మార్పుపై మండిపడ్డ సమత ప్రకాష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో... కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మాట్లాడుతూ... కప్పటి పాండురంగ రెడ్డికి పార్టీ ఎన్ని అవకాశాలు ఇచ్చిన అప్పటికి వాటిని సద్వినియోగం చేసుకోకుండా... సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారడం పాండురంగారెడ్డి కి కొత్త ఏం కాదు అంటూ సమత ప్రకాష్ ఘాటుగా విమర్శలు చేస్తూ పాండురంగ రెడ్డి పై మండిపడ్డారు.. అంతేకాకుండా.. పార్టీ కోసం పనిచేసే మంచి



వాళ్లను సైతం తన సొంత ప్రయోజనాల కోసం పాండు రంగారెడ్డి వాడుకుంటున్నాడని సమత ప్రకాష్ మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీలో.. ప్రజా పాలనలో పేదవారికి న్యాయం జరుగుతుందే తప్ప ఎక్కడ కూడా అన్యాయం జరగదని తెలియజేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే పేద ప్రజలకు అండగా ఉంటున్న పార్టీ ఏదైనా ఉంది అంటే ఏకైక పార్టీ అది కాంగ్రెస్ పార్టీ అని సమత ప్రకాష్ తెలియజేశారు



# విజయమే లక్ష్యంగా బీజేపీ పోటీ

స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పని చేయాలి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం. మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): కులకచర్ల మండలం దళిత మోర్చా అధ్యక్షులుగా బెందురు ఆంజనేయులు,ఓబీసీ మెర్చ మండల అధ్యక్షులుగా చలివేంద్రం మహేష్ ని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో ఎన్నికల కో కన్వీనర్ గాదె మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భాగంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విదివిధానాల గురించి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి,టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఘనపురం వెంకటయ్య పాల్గోని,బూత్ అధ్యక్షులకు,శక్తి కేంద్ర ఇంచార్జ్ లకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అన్ని చోట్ల పోటీ చేస్తుందని నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన పథకాలు,విదివిధానలు బీజేపీని గెలిపిస్తుందని దిమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులను తిప్పికొట్టి బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెల్లి అప్పారావు అరుణ దంపతుల వ్యాపార సేవా

# రంగాల్లో వారిసేవలుచిరస్మరణీయం

– డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవిప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ గెల్లి అప్పారావు అరుణ దంపతులు వ్యాపార సేవరంగాలలో వారి సేవలు చిరస్మరణీయమని డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లోని అన్నపూర్ణ గడ్డి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఇటీవల మృతి చెందిన గెల్లి అప్పారావు అరుణ దంపతుల సంతాప సభలో వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం వ్యాపార సేవా రంగాలలో వారు చేసిన కృషి మరువలేని దన్నారు. పలువురు కాంగ్రెస్, వివిధ పార్టీల, వ్యాపార వర్గాల నాయకులు మాట్లాడుతూ గెల్లి అప్పారావు అరుణ దంపతులు అభివృద్ధి సేవ ఆధ్యాత్మిక రంగాలలో వారి కృషి భవిష్యత్ తరాల వారికి ఆదర్శం అన్నారు.సహృదయ దంపతులు రోజుల వ్యవధిలో మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్,వివిధ పార్టీల, వ్యాపార వర్గాల నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.





# మాదాపురం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న... మహిళ భక్తులు యువకులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని మాదాపురం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువకులు అమ్మవారి దీక్ష తీసుకొని పెద్ద ఎత్తున అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. గ్రామంలో మహిళ భక్తులు ప్రతి ఒక్కరూ ఆటపాటలతో రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున సందడి చేస్తూ మరియు యువత సైతం పాతకాలం నాటి ఆటపాటలు అన్ని మర్చిపోతున్నారు అంటూ.. రోజు కోలాటాలు వేయడం గ్రామంలో అందర్నీ అల్లరించే విధంగా చిన్నారులు సైతం బతుకమ్మలో పెద్ద ఎత్తున పాల్గొని భాగస్వామ్యులు గా ఉంటున్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యూట్యూబ్ లో మోగిన సుక్కా పొద్దున బతుకమ్మ పాట

– యూట్యూబ్లో ఆవాల ప్రసాద్ బతుకమ్మ పాట

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన యువకుడు రూపొందించిన బతుకమ్మ పాట యూట్యూబ్లో రిలీజ్ అయి సంచలనం సృష్టిస్తుంది. గ్రామానికి చెందిన ఆవాల ప్రసాద్ స్వయంగా పాట రాసి సొంత ఖర్చులతో ప్రముఖ నటి నాగ దుర్గ పై చిత్రీకరించి ఆకుల వెంకటేష్ దర్శకత్వంలో రూపొందించిన "సుక్కా పొద్దున లేచింది తెలంగాణ" అనే బతుకమ్మ పాట యూట్యూబ్లో విడుదలై పలువురి ప్రశంసలను అందుకుంది. ఉపాధ్యాయ శిక్షణ పొంది ప్రస్తుతం మడక గ్రామంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆవాల ప్రసాద్ రాసిన ఈ పాటలోని సాహిత్యం సరళంగా, తెలంగాణ సంస్కృతిలో అగ్ర భాగాన నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టత ను తెలియజేస్తూ హృదయానికి హత్తుకునేలా ఉంది.ప్రసాద్ బతుకమ్మ సంబరాన్ని వర్ణిస్తూ... తెలంగాణ సుక్కాపొద్దున లేచి చక్కగా ముస్తాబై తంగేడి పువ్వులు పూసి గుమ్మడి పువ్వై నవ్వింది అన్నారు. తీరొక్క పువ్వు తెచ్చి రాసిగా పోసి అమ్మలక్కలు అందరూ కూడి చక్కగా బతుకమ్మను పేర్చి.. పట్టుకుచ్చు పువ్వులు తెచ్చి పట్టుచీర కట్టినారు... కిలకిల నవ్వులతోటి అందాల సిబ్బిల్లు మెరిసే... పువ్వుల చీర గట్టి పుత్తడి బొమ్మై తెలంగాణ మెరిసింది. ఆహ్లాదకరంగా సాగే ఈ పాటలోని సాహిత్యం తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని కళ్లకు కడుతుంది. ఈ పాటలోని సాహిత్యం ,చిత్రీకరణ వీక్షకులను ఆహ్లాద పరుస్తుంది. పావని, రాజేందర్ ల గాత్రం తో విడుదలైన ఈ పాట మొదటి రోజే వీక్షకుల సంఖ్య వెయ్యి దాటడం గమనార్హం.ఈ పాటను రూపొందించి యూట్యూబ్ లో ప్రసాద్ మ్యూజిక్ ఛానల్ ద్వారా రిలీజ్ చేసిన ఆవాల ప్రసాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఇప్పటికే తన చానల్లో మూడు పాటల్ని రిలీజ్ చేసి వేలాదిమంది వీక్షకులను సంపాదించుకున్నారు. ఈయన మంచి చిత్రకారుడు మరియు శిల్పి. మానవ ఆకృతులను అచ్చంగా సజీవ చిత్రాలుగా మలిచి శిల్పాలను సృష్టించే నైపుణ్యం ఈ యువకుడి సొంతం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతిక వైభవం పట్ల తనకున్న అభిమానంతో శక్తికి మించి ఖర్చు చేస్తూ ఆరోగ్యకరమైన వీడియోలను రూపొందించి యూట్యూబ్ ద్వారా విడుదల చేస్తున్నానని తెలిపారు. ఓదెల మల్లన్న పై వీడియో నిర్మాణం కొనసాగుతుందని త్వరలోనే విడుదల చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక విభాగం లేదా దాతలు ఎవరైనా నిర్మాణ ఖర్చులు సమకూర్చితే, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పేలా చిత్రాలను రూపొందిస్తానని తెలిపారు.




# సైనిక గ్రూప్ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ కితెలంగాణబుక్ఆఫ్‌రికార్డ్స్‌లోచోటు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన పంచతి బాలరాజు సైనిక గ్రూప్ జిల్లా ఇంచార్జిగా జిల్లాలో యువతకి డ్రగ్స్ అవగాహన సదస్సులు కల్పిస్తూ, ఎవరైతే నిరుపేద కుటుంబం నుండి స్టేట్, సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు చదివే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైనిక గ్రూప్(టీజీ %ఽ%ఏపీ )వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి ప్రోత్సాహాన్ని,ఉచిత బుక్స్, షూస్,ట్రైనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నందుకుగాను వారి సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటును కల్పించారు.



### మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తనిఖీ చేసిన

# జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ పోలీస్ కార్యాలయాల తనిఖీలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు మునగాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. ముందుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తన సిబ్బందితో కలిసి గౌరవ వందనంతో ఎస్పీ గారికి స్వాగతం తెలిపారు, కార్యాలయం ప్రాంగణంలో ఎస్పీ గారు మొక్కలు నాటి కార్యాలయం పరిసరాలు పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డ్స్ ను, కోర్టు విధులను, ఎన్ఫోర్స్మెంట్ రికార్డ్స్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సర్కిల్ అధికారిని ఆదేశించారు. కార్యాలయం నందు రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు సమిష్టిగా పని చేయాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణ పటిష్టంగా ఉన్నప్పుడే కింది స్థాయిలో ప్రజలకు విలువైన సేవలు అందుతాయని, సిబ్బంది పటిష్టంగా పనిచేస్తే కేసుల పెండెన్సీ తగ్గుతుందని సూచించారు. సర్కిల్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. జాతీయ రహదారి ఎక్కువగా ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఐ మరియు స్థానిక ఎస్సైని ఆదేశించారు. రోడ్డు భద్రతా మరియు సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. విజయవాడ హైదరాబాద్ లను కలిపే ప్రధాన రహదారి ఉన్నందున అక్రమ రవాణా జరగకుండా నిఘా పటిష్టంగా ఉంచాలని తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సర్కిల్ ఎస్సైలు సూర్యాపేట %ఛు‌ఽఅస్త్రబుఽవ% ఎస్సై అజయ్ కుమార్, మోతె %ూ‌ఽ% అజయ్, డిసిఆర్బి ఎస్ఐ యాకూబ్, డిసిఆర్బి ఏఎస్ఐ అంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, %ఇ‌ఛ% సందీప్ ఉన్నారు







# కర్మయోగి అభియాన్ పథకాలు ఏర్పాటు చేస్తాం.బి.రాహుల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటీడీఏ పరిధిలోని మారుమూల ప్రాంతంలోని 19 మండలాలలోని 130 గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్ పథకమును ఈ నెల 23 నుండి 30 వరకు ఆయా గ్రామాలలో ఆది సేవ కేంద్రాలు ప్రారంభించి రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామములోని సమస్యలు తెలుసుకొని ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాలు జరుగు మండలాల గ్రామాలు దుమ్ముగూడెం మండలంలో అంజుబాక,ఆర్లగూడెం, చిన్న నల్లబెల్లి,సుబ్బారావుపేట,గంగోలు గౌరవం,పైడాకుల మదుగు,చెరువుపల్లి, కొత్తపల్లి,రామచంద్రునిపేట, అచ్యుతాపురం కాటయిగూడెం మహాదేవపురం కోయ నర్సాపురం, లచ్చిగూడెం,మారాయిగూడెం, నారాయణరావుపేట,ధర్మపురం నడికుడి పాత మారేడుబాక,జెడ్.మారేడుబాక, చింతగుప్ప,పైడిగూడెం,సీతానగరం, దబ్బ నూతల,కొత్తూరు,పెద్ద కమలాపురం,కే.లక్ష్మీపురం, రామారావుపేట,సింగవరం, కొత్తగూడెం, అశ్వాపల్లి మండలం రామానుజగూడెం, అనంతపూర్,మర్కోడు,అన్నపురెడ్డిపల్లి మండలం అన్నదేవం,అశ్వాపురం మండలం పాములపల్లి,గొందిగూడెం, మామిళ్ళవాయి,తుమ్మలచెరువు, అశ్వరావుపేట మండలం అనంతారం, వేదాంతపురం,బచ్చువారి గూడెం,జమ్మి గూడెం, మద్దికొండ,కన్నయ్యగూడెం, కావడి గుండ్ల, తిరుమలకుంట, గురుడపాడు,నందిపాడు,బూర్గంపాడు మండలం నకిరిపేట,కృష్ణ సాగర్, ఉప్పుసాక,చండ్రుగొండ మండలం గుర్రంగూడెం, పోకల గూడెంతుంగారం, చర్ల మండలం కేశవాపురం, దేవరపల్లి, కుర్నపల్లి, కత్తిగూడెం, ఆర్. కొత్తగూడెం, బత్తినపల్లి, పెద్ద మెడిసిలేరు, తిప్పాపురం, కలివేరు,బీమనపాడు, సింగసముద్రం, దమ్మపేట మండలం అకినేపల్లి, అంకంపాలెం, నాగుపల్లి, గుండెపల్లి, జగ్గారం, బాలరాజు గూడెం, పట్వారి గూడెం,పెద్ద గొల్లగూడెం, గుండాల మండలం గలబా, గుండాల, లింగగూడెం,ముత్తాపురం,కచనపల్లి, మామ కన్ను, దామరతోగు,సెత్తెనపల్లి, శెట్టిపల్లి, జూలూరుపాడు మండలం పాపకొల్లు,కరివారిగూడెం, మాచినేనిపేట, కరకగూడెం చిరుమళ్ళ, సంపత్ మోతే, రేగళ్ల, సమత ప,లక్ష్మీదేవి పల్లి మండలం కరుకొండ, బంగారుచలక,గుట్ట మల్లారం, పెనుకొండచలక, రేగళ్ల,ములకలపల్లి మండలం రాజన్న గూడెం, కమలాపురం, జగన్నాధపురం,మాదారం, మూకమామిడి, పొగడ్డపల్లి,అన్నారం, పూసుగూడెం, తిమ్మంపేట,పాల్వంచ మండలం చంద్రాల గూడెం,రంగాపురం, పాయకారి యానంబైలు,సూరారం, తోగూడెం,ఉల్వనూరు,కారేగట్టు పినపాక మండలం సింగిరెడ్డిపల్లి,అల్లంపల్లి, గడ్డంపల్లి, కోట్లపల్లి, సుజాతనగర్ మండలం సర్వారం, సీతంపేట, సింగభూపాలెం, టేకులపల్లి మండలం బేతంపూడి, బోడు, గంగారం, గొల్లపల్లి, పెగలపాడు, ఇల్లందు మండలం చల్ల సముద్రం, కొమరారం, రాఘవయ్య గూడెం, మామిడి గుండాల, రొంపేడు గ్రామాలలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని సంబంధిత మండలాలు, గ్రామాలలో జరిగే ఆది కర్మయోగి అభియాన్ రచ్చబండ కార్యక్రమాలకు నియమించబడ్డ నోడల్ ఆఫీసర్లు, ప్రత్యేక అధికారులు డీపీఓలు, బీపీఓలు వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరై ఆది సేవా కేంద్రాలు ప్రారంభించి గ్రామాలలో కాలినడకన ఇంటింటికి తిరిగి గ్రామములోని సమస్యలను తెలుసుకొని గ్రామసభ నిర్వహించి గ్రామస్తుల సమక్షంలో తీర్మానించి ప్రతిపాదనలు తయారు చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# శ్రీ భ్రమరాంబిక అమ్మవారు అన్నపూర్ణ మాతగా దర్శనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు ఈరోజు అన్నపూర్ణ మాత రూపంలో భక్తులకు అలంకార దర్శనమిచ్చారు.దేవాలయ అధ్యక్షుడు పోకల శ్రీధర్, కోశాధికారి కేతేపల్లి వెంకటేష్, మహిళా కమిటీ అధ్యక్షురాలు అంగిరేకుల రమాదేవి, పోకల లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.సాయంత్రం వందలాది మంది భక్తులు కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులతో నిండిన ఆలయ ప్రాంగణం భక్తి కీర్తనలతో మార్మోగింది.





# వివాహిత అదృశ్యం కేసు నమోదు

ప్రజా గొంతుక సెప్టెంబర్ 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండల పరిధి చవిటిగూడెం పంచాయితీ వేపల గడ్డ గ్రామానికి చెందిన కొంగల స్వప్న రాణి,వయసు 34 సంవత్సరాలు గల వివాహిత ఈనెల 15 తారీఖున సుమారు ఉదయం ఏడు గంటల మధ్యలో తన భర్తతో ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లోంచి బయలుదేరి తిరిగి ఇంటికి రాలేదు.ఆమె గురించి నేటి వరకు వరకు ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో కొంగల స్వప్న రాణి భర్త కొంగల సుధాకర్,స్థానిక ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో సమాచారం తెలుపగా స్థానిక ఎస్సై మధు ప్రసాద్ మిస్సింగ్ కేసు గా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# దుర్గమాతను దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం రామాలయం లోని ప్రతిష్టించిన దుర్గ మాత శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రి నీ భక్తులు ప్రజల ప్రజా ప్రతినిధులు సాదర స్వాగతం పలికారు దర్శనానంతరం మంత్రి మాట్లాడుతూ రామాలయం లో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు దుర్గమ్మ దయ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల ఏర్పాట్లు చాలా బాగున్నాయన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం25
సెప్టెంబర్2025

# ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో బుధవారం ఇందిరమ్మ ఇండ్లు కులకచర్ల హరిజన వాడాలో కొనిగల్ల పెంటమ్మ,సాలెటి



రాధ, శివాని అనిత నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్సని భీంరెడ్డి,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గు వేసి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, డైరెక్టర్ నాగని ఎల్లయ్య,భరత్ రెడ్డి,యూత్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు ఇది గళ్ళ శ్రీనివాస్,దొమ్మ బాలయ్య,శివాని కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోలన్ గూడ గ్రామంలో బిజెపి బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

గ్రామ శాఖ అధ్యక్షులు వేణుగోపాల కృష్ణ ఆధ్వర్యంలో చేరికలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా గ్రామంలో... బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గ్రామ శాఖ అధ్యక్షులు బండ వేణుగోపాలకృష్ణ మరియు



ఉపాధ్యక్షులు వేల్పూరి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో.. వేల్పురి రాజు యాదవ్, ఆదరణ జంగయ్య బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కోడూరి జంగయ్య వేల్పురి రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

# తీన్మార్ మాస్ మల్లన్న ను కలిసిన మాల సంఘాల జేఏసి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎస్సీ వర్గీకరణ చట్టం ద్వారా %౦ఎ% లలో 59 కులాలు ఉండగా మిగతా 58 కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని శాసనమండలి సభ్యులు శ్రీ తీన్మార్ మల్లన్న ని. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్.. గ్రేటర్ హైదరాబాద్ మాల



సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న ) తెలంగాణ మాల యూత్ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి. తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది మాదాసు రాహుల్.మాల యూత్ జేఏసీ నాయకులు ప్రణయ్ కుమార్ ల ప్రతినిధి బృందం తీన్మార్ మల్లన్న కార్యాలయంలో స్వయంగా కలిసి జీవో నెంబర్ 99 వల్ల ఎస్సీలలోని 58 కులాలు విద్యా ఉద్యోగాల్లో ఏవిధంగా నష్టపోతున్నారో గణాంతాలతో సహా వివరించారు ఈడబ్ల్యూఎస్ వారికి 10% రిజర్వేషన్ ఇచ్చి.ఎస్సీలను మాత్రం గ్రూప్ వన్ టూ త్రీ గా విభజించి అత్యంతవెనుకబడిన58 ఎస్సీ కులాలకు రోస్టర్ విధానంలో పూర్తిగా అన్యాయం చేసినారని తీన్మార్ మల్లన్నకు వివరించారు.తనను కలిసిన మాల సంఘాల జేఏసీ నాయకులతో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు చేస్తున్న ధర్మ పోరాటానికి తాము పూర్తిగా మద్దతుగా ఉంటామని.ఎస్సీ లోని 59 కులాలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం వద్ద తమ వాదనలు వినిపిస్తామని తెలిపారు..




# టి.ఎస్.ఆర్.టి.సి దొరికింది సందు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం దసరా పండుగ సెలవుల సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సు లో టికెట్ పై 50% ఎక్స్ట్రా చార్జ్, తీసుకోవడం వల్ల సామాన్యులు చాలా ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణలో దసరా పండగ అంటేనే చుట్టాల ఇంటికి వెళుతూ అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ నాడు ఆర్టీసీ టికెట్ 50% ఎక్కువగా తీసుకోవడం వల్ల సామాన్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.ఆర్టీసీ యాజమాన్యం మరియు ప్రభుత్వం సామాన్యులపై భారం మోపకుండా నార్మల్ ఛార్జ్ గా టికెట్ రేటు పెట్టాలని, సామాన్యులు అందరూ కోరుకుంటున్నారు..



# అన్నపూర్ణాదేవిగాదర్శనమిచ్చినగాయత్రిఅమ్మవారు.

ఆర్యవైశ్యసంఘంసభ్యులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లావడ్డేపల్లిమండలకేంద్రమైనశాంతినగర్,లోనిశ్రీవాసవికన్యకాపరమేశ్వరి దేవాలయంలోసంఘంఅధ్యక్షులు,రావూరిసురేష్,కుమార్,శెట్టిఆధ్వర్యంలోఆర్యవైశ్యమహిళాసోద రీమణులుదేవీశరన్నవరాత్రుల్లోభాగంగా(మూడవ)రోజుఅమ్మవారినిఅన్నపూర్ణదేవిగాఘనంగా అలంకరించడంజరిగింది.ప్రాతఃకాలంనుండే,పూజారి వినయ్ కౌశల్ శర్మ చేతులమీదుగా,అమ్మ వారికిఅభిషేకాలు,హోమాలు,కుంకుమార్చనలు,హోమాలుజరిపించారు.అలాగేసాయంత్రం సమయంలోఆర్యవైశ్యసోదరీమణులఆధ్వర్యంలోవియ్యంతో అర్చన పల్లకి సేవలుజరిపించారు.పూజానంతరంపూజాకౌశల్,శర్మచేతులమీదుగా మహామంగళహారతినిర్వహించి ఆర్య వైశ్య సంఘం సోదరీమణుల చేతులమీదుగా,భక్తులకుతీర్థ,ప్రసాదవితరణలుచేశారు. పైకార్యక్రమాలు అన్నింటిలోనూఆర్య వైశ్య సోదరీమణులు పెద్దసంఖ్యలోఅమ్మవారిని దర్శనంచేసుకున్నారుఈ కార్యక్రమంలోఆర్యవైశ్యసోదరీమణులుతదితరులుపెద్దఎత్తునపాల్గొన్నారు.

# నల్లమల కవులకు శ్రీ శ్రీ కళావేదిక తెలుగు కీర్తి పురస్కారాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో జరగనున్న మహాసాహితీ వేదికపై తెలుగు కీర్తి పురస్కారాలు ఘనంగా ప్రదానం చేయబడనున్నాయి. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షుడు మండికారి బాలాజీ తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికై ఆహ్వానం అందుకున్నారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ "తెలుగు సాహిత్యాభివృద్ధికి, తెలుగు భాషను ప్రపంచవ్యాప్తంగా కీర్తి చేకూర్చేందుకు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ఈశ్వరీ భూషణం చేస్తున్న కృషి



అపారమైంది. ఇప్పటి వరకు 36 జాతీయ, అంతర్జాతీయ రికార్డులు సాధించిన కళావేదిక ఇది వరకూ నిర్వహించిన 154 సాహిత్య వేడుకల తరువాత, ఇది 155వ మహోత్సవం కావడంతో మరింత వైభవంగా జరుగుతోంది" అని తెలిపారు. భాగ్యనగరం ఈ సాహితీ ఉత్సవానికి సిద్ధమవుతుండగా, డాక్టర్ కత్తిమండ ప్రతాప్ (శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు), ఈశ్వరీ భూషణం (జాతీయ అధ్యక్షురాలు) సాహితీ వేదికపైకి పలువురు ప్రతిభావంతులైన కవులు, రచయితలు, కళాకారులను తీసుకురావడానికి శ్రమిస్తున్నారని బాలాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ప్రాంతానికి చెందిన ప్రముఖులు డాక్టర్ ప్రతాప్ కౌటిల్య, మల్లికేడి రామోజీ, తిప్పర్తి అనిత, పోలా సాయిజ్యోతి, శ్రీమతి మంద సురేఖ, రాచమల్ల మల్లిఖార్జున, గుంటి లత, బక్కయ్య యాదవ్ శ్రీనయ్య గౌడ్, ఆవంచ శేఖర్, భీమాచారి, శివాచారిలకు కూడా తెలుగు కీర్తి పురస్కారాలు అందనున్నాయి.



# రక్షకభటులకు ఆరోగ్యరక్షణగా సహస్ర ఫౌండేషన్

సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని స్థానిక రక్షక భటుల కార్యాలయంలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బందికి సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ హోమియో వ్యాధి నివారణ ఔషధాలు పంపిణీ బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వర్షకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పోలీసులు ఆరోగ్య ఉంటేనే తమ విధిని సక్రమంగా నిర్వర్తిస్తారని అన్నారు. ముఖ్యంగా శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువ ఉండడం చేత గుండె జబ్బులు వస్తాయని, ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ 3214 కేసులు పరుస్కారం జడ్జి రత్న పద్మావతి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి తేదీ 2025 సెప్టెంబర్ 13 శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 3214 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ వారిని జిల్లా జడ్జి రత్న పద్మావతి అభినందించారు ఈ రోజు జిల్లా కోర్టు ప్రాంగణం లో ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర





న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించడంతో ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్పూర్తితో పని చేయాలని జిల్లా జడ్జి రత్న పద్మావతి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.అదనపు జిల్లా జడ్జి నారాయణ, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ , శ్రీనిజ కోహిర్కార్, మేజిస్ట్రేట్, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు,జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చిట్కుల్ స్వయం భూ తుల్జా భవాని మాత దేవాలయాన్ని దర్శించుకున్న

## ఎమ్మెల్యే జిఎంఆర్ లక్ష రూపాయల విరాళం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 24 పటాన్చెరు దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గల శ్రీ స్వయం భూ తుల్జా భవాని మాత దేవాలయాన్ని మంగళవారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు నవరాత్రులను పురస్కరించుకొని ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమానికి లక్ష రూపాయల సొంతినిధులను విరాళంగా అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయం భూగా వెలసిన అమ్మవారి దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు




# శిల్పారామంలో ఘనంగా నవరాత్రి,బతుకమ్మ సంబరాలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో నవరాత్రి, బతుకమ్మ %ఎ% దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళాను ఘనంగా నిర్వహిస్తున్నారు. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో



ఉన్నాయి. సంగీత సిస్టర్స్ సంగీత కళ, రాజ్యలక్ష్మి బృందం లలిత పాటలు అలరించాయి. కిరణ్మయి బోనాల బృందం "నవరత్న" కూచిపూడి నృత్య రూపకం ఎంతగానో అలరించింది. సంచలన, సమ్మోహన, శృతి, స్వాతి, కృతి, తరుణిగా, అనన్య, స్తుతికళ్యాణ్, హర్షిత, శరణ్య, సహస్ర, ద్రితి, తన్వి, సరయు మొదలైన వారు నవదుర్గలుగా నర్తించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలి : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 24 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే గాంధీ న సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఉప కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే సీఎం దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని అధికారులను ఆదేశించారు. అవసరమున్న చోట రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుంది అని, విధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ మెహ్రా, %రాజా% వెంకటరమణ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి 18వ ఏట

# దుర్గమాతను నెలకొల్పడం ఎంతో అదృష్టం నీలం మధు ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 24 దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారుదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి చిట్కుల్ గ్రామంలోని తన



ఇంటి ఆవరణలో గత 18సంవత్సరాల నుండి నెలకొల్పుతున్న దుర్గమాత సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని తెలిపారు అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో పరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు

# రోడ్డును కప్పేస్తున్న పిచ్చిమొక్కలు!

స్థానిక నాయకుల సహకారంతో తొలగింపు గంగారం సెప్టెంబర్ 24 (ప్రజా గొంతుక)రహదారికి ఇరువైపులా మొలిచిన పిచ్చిమొక్కలు పెరుగుతూ రోజురోజుకూ రోడ్డుపైకి వ్యాపిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఎదురుగా వాహనం కనబడక యాక్సిడెంట్ కావడంతో వ్యక్తి మరణించడం జరిగింది అంతేకాకుండా ఒకవేళ అత్యవసర పరిస్థితిలో ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయాలంటే వారికి గగనమే అవుతోందాని సమాచారాన్ని తెలుసుకున్న మంత్రి సీతక్క గారు వెంటనే స్థానికంగా ఉన్న







నాయకులకు సమాచారం అందించగా గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, శ్రీ కోదండ రామాలయ చైర్మన్ సైప సురేష్ మరియు స్థానిక ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించార్ దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఈన్ని రోజులు ఈ రోడ్లపై వెళ్లాలంటే ప్రాణాలని అరిచేతిలో పెట్టుకొని వెళ్లేవారమని రోడ్డుకు ఇరువైపు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం చాలా సంతోషంకరమని మంత్రి సీతక్కగారికి రుణపడి ఉంటామని వారి యొక్క ఆనందాన్ని వ్యక్తపరిచారు

# సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలి

ఎస్ఐ మధు ప్రసాద్ప్రజా గొంతుక సెప్టెంబర్ 24 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి ఎస్ బి ఐ బ్యాంక్ లో సైబర్ క్రైమ్ నేరాల గురించి స్థానిక ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్.ప్రజలకు,బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మోసపూరిత లింకులు ఓపెన్ చేయద్దని,బ్యాంకు పేరుతో ఎవరైనా మోసపూరిత కాల్ చేసి ఓటిపి అడిగితే ఎవరూ షేర్ చేయొద్దని,ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన పెంచుకోవాలని




వివరించారు.అధిక డబ్బులు వస్తాయని ఈ లింకు ఓపెన్ చేయమని మోసపూరితమైన లింకులను ఓపెన్ చేయొద్దని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ బిఐ బ్రాంచ్ మేనేజర్ పుల్లారావు,బ్యాంకు సిబ్బంది,ఏఎస్ఐలు బండి పుల్లారావు వగ్గేల లక్ష్మణ్ రావు ఇతర సిబ్బంది




# గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలోభారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర బిజెపి పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు సేవపక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సేవాపక్షం లోని భాగంగా ఈరోజు బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో బిజెపి పార్టీ గ్రామా శాఖ తరుపున గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉచితంగా బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు మండల నాయకులు కొక్కుల కొండ వేంకటేష్, సాంబయ్య, ఎలా రాజశేఖర్, గడోజు రవీంద్ర చారి, సిద్దులు,బాను చందర్, బాలయ్య, బాలరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణా దేవికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన జోగు లక్ష్మి శ్రీనివాస్ దంపతులు

గండీడ్ సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ దగ్గర దుర్గామాత . దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అన్నపూర్ణ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి జోగు లక్ష్మి శ్రీనివాస్ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# డాక్టరేట్ పొందిన కరుణ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్ బచ్చన్నపేట మండలం జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామ వాసి, కరుణ రెడ్డి కూకట్ పల్లి లోని జె ఎన్ టి యు హెచ్ హైదరాబాద్ కెమిస్ట్రీ లో ఫుల్ టైం పరిశోధన చేసి ఇంటర్నేషనల్ జర్నల్స్ పబ్లికేషన్స్ లో ప్రచురణ పొంది పి హెచ్ డి థీసెస్ సమర్పించగా , మూల్యాంకన అంతరం ఇంటర్వ్యూ నిర్వహించి డాక్టరేట్ పొందడానికి అర్హత సాధించింది. అనంతరండిజైన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఇండోల్ థైజోలోపిరిడిన్ బెసుడ్ హెట్రోసైకిలిక్ కాంపౌండ్స్ అండ్ థైర్ బయోలాజికల్ సైన్స్" అనే అంశంపై ప్రో. చిట్టిరెడ్డి వెంకటరమణ రెడ్డి పర్యవేక్షణలో పి హెచ్ డి పూర్తి చేసి 14 వ స్నాతకోత్సవంలో పి హెచ్ డి పట్టా తీసుకుంది



# బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 24 పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించబోయే సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు మంగళవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సాకి చెరువు కట్టపై బతుకమ్మ పండగ ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు ప్రతి సంవత్సరంలాగానే ఈసారి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలతోపాటు ప్రముఖ జానపద సినీ గేయ కళాకారులచే సంస్కృతిక విభావరి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు బతుకమ్మ ఘాటు వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బందితోపాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంటారని తెలిపారు విద్యుత్ దీపాలు తాగునీరు అత్యవసర వైద్య సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ డి ఈ కృష్ణవేణి ఏ ఈ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాణాపాయంగా తాటిపల్లి కెనాల్ బ్రిడ్జి రోడ్డుశిథిలావస్థ స్థితిలో వంతెన

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 24 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల మండల కేంద్రంలోని తాటిపల్లి గ్రామంలో నిజామాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో పురాతనమైన ఎస్ఆర్ఎస్పి కెనాల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. తాటిపల్లి గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, రైతులు,



స్కూల్ వ్యాన్,నిజామాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు , జగిత్యాల వెళ్ళే ప్రయాణికులు ఈ బ్రిడ్జి మీద నుండే వెళ్తూ ఉంటారు. పురాతన బ్రిడ్జి కావడం, వర్షపు నీరు నిలవడంతో బ్రిడ్జి గుంతలుగా ఏర్పడి రక్షణ గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. తాటిపల్లి బ్రిడ్జి శిథిలావస్థలో ఉండడం, బ్రిడ్జిపై నుంచి ప్రయాణిస్తున్న విద్యార్థులు కాలువలోకి తొంగి చూస్తున్నారని, రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అంతే కాకుండా ఇప్పటి వరకు ఎన్నో ఆక్సిడెంట్స్ అయ్యాయని, వెహికిల్స్ కెనాల్ లో కూడా పడ్డాయని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి బ్రిడ్జి మరమ్మతులు చేసి ప్రమాదం జరగకుండా నివారించాలని గ్రామస్తులు, ప్రయాణికులు తెలుపుతున్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంధమల్ల కృష్ణయ్య సుజాత దంపతుల కుమార్తె వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, అల్వాలరమేష్, గంధమల్లజంపయ్య,తమ్ముడి మహేందర్, విజయ భాస్కర్, భావనపల్లిఅంజయ్య, రాగిరి సత్తయ్య తదితరులు